

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 188 | ది.28-9-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-



## ఏపీలో వరద బాధితులకు రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం



**అమరావతి,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలు, వరదలతో విలవిల్లాడిన ఆంధ్రప్రదేశ్ కు రిలయన్స్ ఫౌండేషన్ సాయం చేసేందుకు ముందుకొచ్చింది. తన వంతుగా సీఎం సహాయ నిధికి రూ.20 కోట్ల సాయాన్ని అందజేసింది. ఈ మేరకు రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పీఎంఎస్ ప్రసాద్, పీవీఎల్ మాధవరావు సీఎం చంద్రబాబును కలిసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విపత్తు నుంచి వరద బాధితులను ఆదుకోవడంలో వారు అందించిన సహకారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రిలయన్స్ ప్రతినిధులు తనకు చెక్కు అందజేసిన ఫొటోను సీఎం తన 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు.

## తిరుమల శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ టీటీడీ నిబంధనలను పాటించాలని కోరుతున్నా

● భక్తుల మనోభావాలు, ఆచారాలకు భిన్నంగా ఏ ఒక్కరూ వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేస్తున్నా : ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్



**అమరావతి,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్ల మంది హిందువుల అతిపెద్ద పుణ్యక్షేత్రం. ఈ దివ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండడం మన అందరి అదృష్టం. ఏడుకొండలవాడి పవిత్రతను కాపాడేందుకు, భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు మా ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్టలతో, శ్రద్ధాసక్తులతో స్వామివారిని కొలుస్తారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఆ క్షేత్ర పవిత్రతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉంది. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలను, ఆగమశాస్త్ర ఆచారాలను, టీటీడీ నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నాను. భక్తుల మనోభావాలను, ఆలయ ఆచారాలను భిన్నంగా ఎవరూ వ్యవహరించద్దని విజ్ఞప్తి చేస్తున్నాను అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## అడవుల సంరక్షణకు అరుదైన ఒప్పందం

● కర్ణాటకతో కలిసి భవిష్యత్తులోనూ ముందుకు వెళ్తాం ● ఆంధ్రప్రదేశ్ - కర్ణాటక రాష్ట్రాల మధ్య జరిగిన ఎంఓయూ చారిత్మాత్మకం ● కుంకీ ఏనుగులు, సమాచార మార్పిడి, గిరిజనుల శిక్షణ, స్మగ్లర్లపై నిఘా, ఎకో టూరిజం, ప్రత్యేక టాస్క్ ఫోర్సుల ఏర్పాటు ● రెండు విభిన్న ప్రభుత్వాలు మధ్య కీలక ఒప్పందం ● సంతకాలు చేసిన ఇరు రాష్ట్రాల అటవీ శాఖ ఉన్నతాధికారులు ● కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే ● ఎంఓయూల మార్పిడి అనంతరం ప్రసంగించిన పవన్ కళ్యాణ్, ఈశ్వర్ బి. ఖండ్రే



**విజయవాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** సమగ్ర అధ్యయనం, విజ్ఞానం, సహకారంతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల అటవీ శాఖలు భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని నిర్ణయించాయి. ఇప్పటి వరకు దేశంలో ఎప్పుడూ లేని విధంగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య అడవుల పరిరక్షణ, వన్య ప్రాణులన సంరక్షణ, గిరిజనులకు శిక్షణ, సమాచార మార్పిడి, ఏనుగుల సమస్య, ఎకో టూరిజం వంటి కీలకమైన అంశాల పట్ల మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ (ఎంయూఓ) కుదిరింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రే సమక్షంలో ఎంయూఓ కుదిరింది. విజయవాడలో శుక్రవారం ఓ హోటల్ లో జరిగిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో ఇరు రాష్ట్రాల అటవీశాఖ ఉన్నతాధికారులు సంతకాలు చేసి ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. 6 కీలకమైన అంశాల్లో ఈ సమన్వయం నిరంతరాయంగా రెండు రాష్ట్రాల మధ్య సాగనుంది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "చిత్తూరు జిల్లాకు వివిధ సందర్భాల్లో వెళ్లినపుడు అక్కడ ప్రజలు ఏనుగుల గుంపులు పంట పొలాల మీద పడుతున్నాయని, ఆస్తి నష్టంతో పాటు ప్రాణాలు పోతున్నాయని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నామని చెప్పారు. ఇది కేవలం చిత్తూరు జిల్లాలో కాకుండా, రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా సమస్య ఉంది. నేను అటవీశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే ప్రజలకు సంబంధించిన ఈ ఏనుగుల సమస్యను ఎలా అధిగమించాలని అధికారుల సమీక్ష సమావేశంలో అడిగాను. దీనికి వారు ఏనుగుల గుంపులను కంట్రోల్ చేయాలంటే కర్ణాటక వద్ద శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల వల్లనే సాధ్యమని చెప్పారు. వెంటనే కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రే తో మాట్లాడితే ఆయన మరో మాట లేకుండా సహకరిస్తామని హామీ ఇచ్చి, రెండు రోజుల్లోనే సమావేశం ఏర్పాటుకు ముందుకు వచ్చారు. దీంతో బెంగళూరుకు వెళ్లి అక్కడ సమావేశంలో పాల్గొన్నాను. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తోనూ చర్చిస్తే సానుకూలంగా స్పందించారు. ఈ సమయంలో అక్కడ అధికారులు చెప్పిన విషయాలు, వారి ఆతిథ్యం, సహకారం నన్ను ఆకట్టుకున్నాయి. కేవలం ఏనుగుల కోసమే కాకుండా ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న కీలకమైన అంశాలపై పరస్పర సహకారం అవసరం అని చెప్పడంతోపాటు, ఇతర అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించి రెండు రాష్ట్రాలు దీనిపై ఎంఓయూ చేసుకొని ముందుకు వెళ్దామని చెప్పారు. నాకు చిన్నప్పటి నుంచి కన్నడ భాష అంటే విపరీతమైన ప్రేమ. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ గంధద గుడి సినిమాలో అడవుల రక్షణ కోసం ఆయన చూపించే హీరోయిజం ఆకట్టుకుంది. ఇప్పుడు రాష్ట్రం కోసం అటవీశాఖ తరఫున పక్క రాష్ట్రంతో ఒప్పందం చేసుకోవడం ఆనందంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ కు ఎర్రచందనం స్మగ్లర్ల సమస్య ఉన్నట్లే, కర్ణాటకకు శ్రీగంధం చెట్ల కొట్టివేత సమస్య అధికంగా ఉంది. దీంతోపాటు పరిజ్ఞానం, పరస్పర సహకారం, సిబ్బందితో కలిసి ప్రత్యేక టాస్క్ ఫోర్సుల ఏర్పాటు, వన్య ప్రాణుల సంరక్షణ, ఎకో టూరిజం అభివృద్ధి, గిరిజనులకు ప్రత్యేక శిక్షణ వంటి కీలకమైన అంశాలపై రెండు రాష్ట్రాలు కలిసి పని చేయనున్నాయి. పరస్పరం సహకరించుకుంటూ, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. దీనివల్ల చాలా సమస్యలు తీరుతాయి. ముఖ్యంగా రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత అడవుల్లో జరిగే అసాంఘిక శక్తులను అరికట్టవచ్చు. కుంకీ ఏనుగులను కర్ణాటక మనకు ఇవ్వడమే కాకుండా శిక్షణ కోసం మావటీలను పంపనుంది. రాష్ట్రంలో కుంకీ ఏనుగుల శిక్షణకు ప్రత్యేకంగా ఓ శిబిరం ఏర్పాటు చేయనుంది. మేం అడిగిన వెంటనే ఏనుగులను ఇవ్వడానికి ఒప్పుకోవడమే కాకుండా, అన్ని విధాలా సహకారం అందించడానికి ముందుకు వచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మార్గదర్శకంలో అటవీశాఖ అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్లనున్నాం" అన్నారు.

## ఏపీ అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది - దగ్గుబాటి పురంధేశ్వరి



**విజయవాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో ఆర్థికంగా బలోపేతం చేయడానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. భవానిపురం లోని ఎస్ కన్వెన్షన్ సెంటర్ లో శుక్రవారం బిజెపి సభ్యత్వాల నమోదు కార్యక్రమం నేపథ్యంలో బిజెపి నాయకులు, శ్రేణులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 కోట్ల సభ్యత్వాలను నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి ఆవిర్భవించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు సెప్టెంబర్ 2 నుంచి జాతీయ స్థాయిలో ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమం లక్ష్యాన్ని నిర్దేశించుకొని విజయవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. బిజెపి సిద్ధాంతం ప్రకారం ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి సభ్యులందరూ తమ సభ్యత్వలను పునరుద్ధరించుకోవాలని సూచించారు. అక్టోబర్ 15 వరకు జరిగే ఈ సభ్యత్వ నమోదు కార్యాశాలలో బీజెపి శ్రేణులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కొత్త సభ్యత్వాల నమోదును వేగవంతం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ సమర్థవంతమైన పాలనలో ప్రజలందరూ స్వచ్ఛందంగా బిజెపి లో సభ్యులుగా చేరడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఐదేళ్ల వైసిపి అరాచక పాలనలో ఇసుక కుంభకోణం, మద్యం మాఫియా, భూ కబ్జాలతో ఆకాశమే హద్దుగా అవినీతి పాలన జరిగిందని ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుపతి శ్రీవారి లడ్డు తయారీ లో కల్తీపై హిందువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సిట్ విచారణకు ఆదేశించిందని నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 12500 కోట్ల రూపాయల నిధులు, రాజధాని అమరావతికి 15000 వేలకోట్ల రూపాయలు అనంతపురం టు అమరావతి ఎక్స్ ప్రెస్ హైవే కి 29000 వేల కోట్ల రూపాయల నిధులను అందించామన్నారు. అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఏపీకి రైల్వే జోన్ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ హక్కుగా భావిస్తున్న అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అందాల్సిన 27 పథకాలను గత వైసిపి ప్రభుత్వం రద్దుచేసి ఆర్థిక సంఘం నిధులను కూడా దారి మళ్లించిందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 13వేల గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రికార్డును నెల నెలకొల్పారన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో ఆర్థికంగా, బలోపేతం చేయడానికి ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. పురందేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, జాతీయ కార్యవర్గ సభ్యులు కృష్ణదాస్, ఏపీ ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, జయప్రకాశ్ నారాయణ, మట్టా ప్రసాద్ , మీడియా సెల్ కన్వీనర్ పాతూరి నాగభూషణం, ఎన్టిఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ. 73 వేల కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక

● ప్రాధాన్య రంగానికి రూ. 27 వేల కోట్ల రుణ ప్రతిపాదనలు.
● బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషిచేయాలి.
● బ్యాంకర్లు ముంపు ప్రభావిత ప్రజలకు అవసరమైన సేవలు అందించాలి. ● జిల్లా కలెక్టర్ డా. జి.సృజన




**విజయవాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ప్రజల సంక్షేమం, ఆర్థిక ప్రగతి లక్ష్యంగా ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమని.. వార్షిక రుణ ప్రణాళిక (ఏసీపీ) కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన బ్యాంకర్లను కోరారు. శుక్రవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టర్ సృజన అధ్యక్షతన 9వ జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశాలు జరిగాయి. సమావేశంలో తొలుత కలెక్టర్ సృజన.. ఎల్‌డీవో పీఎం పూర్ణిమ, సమావేశ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, ఎల్‌డీఎం కె.ప్రియాంకతో కలిసి 2024-25 ఆర్థిక సంవత్సర బ్యాంకింగ్ వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద వ్యవసాయ రంగానికి రూ. 13,400 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 11,300 కోట్లు రుణ లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ. 27 వేల కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ. 46 వేల కోట్ల మేర లక్ష్యాలను రుణ ప్రణాళికలో పొందుపరిచినట్లు వివరించారు. ఇతర ప్రాధాన్య రంగానికి రూ. 2,300 కోట్ల రుణాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సర రుణ ప్రణాళిక లక్ష్యాల్లో ఈ ఏడాది జూన్ 30వ తేదీ వరకు పురోగతిని చూస్తే ప్రాధాన్య రంగంలో 37.81 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 50.47 శాతం, మొత్తం వార్షిక రుణ ప్రణాళికలో 45.79 శాతం మేర లక్ష్యాలను చేరుకున్నట్లు వివరించారు. పూర్తిస్థాయిలో రుణ లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకర్లు, జిల్లా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు దిశగా ప్రోత్సహించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రధానమంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం (పీఎంఈజీపీ), స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిధి, ఆర్థిక అక్షరాస్యత, ఏపీటిడ్కో-పీఎంఏవై (యూ) తదితరాలపైనా సమావేశంలో చర్చించారు.

**వరద ప్రభావిత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు కీలకం:** గతంలో ఎప్పుడూ లేనివిధంగా విజయవాడ అర్బన్‌తో పాటు పరిసర ప్రాంతంలో ముంపు నష్టం వాటిల్లిందని.. బాధితులను కష్టాల నుంచి గట్టెక్కించేందుకు వీలుగా వారికి బ్యాంకింగ్ సేవల ద్వారా ఆర్థిక చేయూతనివ్వాల్సి ఉందన్నారు. ఇప్పటికే బ్యాంకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా రీషెడ్యూలింగ్, కొత్త మూలధన రుణాల మంజూరు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతోందని.. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ప్రకృతి విపత్తు ప్రభావిత జిల్లాలో ఆర్‌బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాంకింగ్ సేవలు అందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి పార్థసారథి

● తాను ప్రజల సేవకుడిని అనడమే కాదు..చేతల్లో చూపిన మంత్రి
● రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు వెంటనే వైద్య సేవలందేలాచేసిన మంత్రి




**నూజివీడు/ఏలూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** చాట్రాయి మండలంలో పర్యటన నిమిత్తం శుక్రవారం నూజివీడు లో మంత్రి కార్యాలయంనకు వస్తున్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు మండలం తుక్కులూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం చూసి వెంటనే స్పందించారు. తాను స్వయంగా తన వాహనం దిగి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెర్సీపూడి కి చెందిన కె. సాల్వే అనే మహిళను హుటాహుటిన ప్రత్యేక వాహనంలో నూజివీడు ఏరియా ఆసుపత్రి పంపించారు. అనంతరం నూజివీడు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేంద్ర సింగ్ కు ఫోన్ చేసి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళను ఏరియా ఆసుపత్రికి పంపిస్తున్నామని, సదరు మహిళ ప్రాణాపాయం నుండి కాపాడి మెరుగైన వైద్య సేవలందించాలని, మహిళ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకి తెలియజేయాలని మంత్రి డా. నరేంద్ర సింగ్ కు చెప్పారు. గాయపడిన మహిళను ఆసుపత్రికి పంపించే సమయంలో మంత్రి పడిన తపన, వైద్యాధికారి కి ఫోన్ చేసి ఆదేశించిన తీరును అక్కడి ప్రజలు గమనించి మానవత్వంతో పాటు ప్రజా సేవకుడి అనే మాటకు అర్థాన్నిచూపిన మంత్రి పార్థసారథి అని కొనియాడారు. తాను ప్రజా సేవకుడిని అని చెప్పడమే కాదు చేతల్లో చేసి చూపిన మంత్రి కొలుసు పార్థసారథి

## ఇది రాక్షస రాజ్యం... తిరుమల వెళ్లకుండా అడ్డుకుంటున్నారు: జగన్

**అమరావతి, సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** తన రాజకీయ జీవితంలో ఇంత దుర్మార్గమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి అయిన తాను తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వెళుతుంటే అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. ఇవాళ తిరుమల పర్యటన రద్దు చేసుకున్న అనంతరం జగన్ మీడియా సమావేశం నిర్వహించారు. ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ... దేవుడి దగ్గరకు వెళుతుంటే అడ్డుకునే కార్యక్రమాన్ని ఎప్పుడూ చూడలేదని చెప్పారు. జగన్ తో పాటు వెళ్లేందుకు అనుమతి లేదంటూ వైసీపీ నేతలకు నోటీసులు ఇచ్చారని దుయ్యబట్టారు. ఇది రాక్షస రాజ్యం కాదా? అని ప్రశ్నించారు. లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేసేందుకే ఇలా చేస్తున్నారని అన్నారు. వంద రోజుల ప్రభుత్వ పాలన వైఫల్యాల నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా బీజేపీ శ్రేణులను పిలిపించారని... ఇది బీజేపీ పెద్దలకు తెలుసో? తెలియదో? అని జగన్ చెప్పారు. తిరుమలకు అనుమతి లేదంటున్నారని... మాజీ సీఎంకు స్వామిని దర్శించుకునే హక్కు కూడా లేదా? అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేసి దేవుడి పవిత్రతను దెబ్బతీశారని దుయ్యబట్టారు.

## గుంటూరు జెడ్పి సీ.ఈ.వో.గా వీర్ల జ్యోతి బసు



**గుంటూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సీ.ఈ.వో. గా వీర్ల జ్యోతిబసు బాధ్యత స్వీకరించారు. గ్రూప్ వన్ స్థాయి అధికారిగా పంచాయతీరాజ్ శాఖకు కేటాయించబడ్డారు.కృష్ణాజిల్లా మొవ్వ ఎంపీడీవో గా ప్రభుత్వ సర్వీస్ లో వచ్చిన వీరు వివిధ జిల్లాల్లో, వివిధ శాఖలలో జిల్లా అత్యుత్తమ అధికారిగా పేరు పొందారు. గత సాధారణ ఎన్నికల వరకు ఉమ్మడి కృష్ణ జిల్లా జడ్పి సీ.ఈ.ఓ. బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల వీరిని గుంటూరు సీఈఓ గా ప్రభుత్వ నియమించడంతో గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సీఈఓ మోహన్ రావు నుంచి మంగళవారం బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా జ్యోతిబసుకు జడ్పీ వివిధ విభాగాల ఏవోలు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హేనీ క్రిష్టి నాను సి.ఈ.ఓ.జ్యోతిబసు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఎం.పీ.డీ.వో. దగ్గర నుంచి వివిధ జిల్లాల అధికారి స్థాయి వరకు అత్యుత్తమ ప్రభుత్వ సేవలకు గాను జ్యోతి బసు పలు సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు, ప్రశంస పత్రాలు, అభినందనలు పొందారు. వీరి సోదరి రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని బి. ఉదయ లక్ష్మి డి.ఆర్.డి.ఏ., పి డి గా,జాయింట్ కలెక్టర్ గుంటూరు జిల్లాలో విశిష్టమైన సేవలందించారు.

## నూతన అబ్కారీ పాలసీ అమలు సిద్ధం కావాలి

● ప్రోషిబిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ నిషాంత్ కుమార్ ● ఐఎంఎల్ డిపోలు, రిటైల్ అవుట్ లెట్ల బాధ్యులతో దృశ్య శ్రవణ విధాన సమీక్ష



**విజయవాడ, సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు, సమయపాలన తప్పని సరి అతి త్వరలో రానున్న నూతన ఎక్సైజ్ పాలసీ అమలుకు రాష్ట్ర వ్యాప్తంగా అబ్కారీ శాఖ సంసిద్ధంగా ఉండాలని ఆ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం కమీషనరేట్ నుండి సంచాలకులు ఐఎంఎల్ డిపోలు, రిటైల్ అవుట్ లెట్ల బాధ్యులతో దృశ్య శ్రవణ విధాన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతమున్న దేశీయ తయారీ విదేశీ మద్యం డిపోలు, రిటైల్ అవుట్‌లెట్ ల పనితీరును ఈ సందర్భంగా మదింపు చేసారు. సమీక్షలో భాగంగా డిపోలు, ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లలో నిల్వలను ఎప్పటి కప్పుడు అంచనా వేయాలని నిషాంత్ కుమార్ సూచించారు. ప్రభుత్వానికి నష్టం వచ్చే విధంగా షాపులను నిర్దేశించిన సమయానికంటే ముందుగా మూసివేయటాన్ని అంగీకరించబోమని, తప్పని సరిగా సమయ పాలన పాటించాలని స్పష్టం చేసారు. ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్లు తమ పరిధిలోని స్టేషన్ లను సందర్శించాలని ఆదేసించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులను పరిశీలించి కంద్ర కార్యాలయానికి నివేదించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబార్డినేట్ కార్యాలయాల్లో త్రైమాసిక, అర్ధ-వార్షిక, వార్షిక తనిఖీలు నిర్వహించాలన్నారు. దిగువ స్థాయి సిబ్బందికి సంబంధించి అవసరమైన బదిలీలను నిర్వహించాలని నియామక అధికారులకు నిషాంత్ కుమార్ ఆదేశాలు జారీచేసారు. పాలసీ మార్పుల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లు ప్రైవేట్ నిర్వహణకు మారుతున్న పరిస్థితులలో రిటైల్ అవుట్‌లెట్‌ల వద్ద ఆస్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, పిఓఎస్ మెషీన్‌లు, నగదు భద్రతా బీరువాలు, రిఫ్రిజిరేటర్లు, ఇతర పరికరాలకు సంబంధించి జాబితాలు సిద్ధం చేయాలని అయా ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సమస్యలను అధికమించటానికి అక్కడి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, సమస్యాత్మకంగా గుర్తించబడిన ప్రాంతాలలో అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీ యాదవ్ కు శుభాకాంక్షలు తెలుపుతున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్
–విజయవాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :

# నారా లోకేష్ ను కలిసిన ఏపీ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లా



**విశాఖపట్నం,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లా వెలుగు జ్యోతి నారా లోకేష్ ను విశాఖపట్నం ప్రజా దర్బారులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి డీఎస్సీ 2008లో ప్రస్తుతం మినిమం టైం స్కేల్లో పనిచేస్తున్న 2193 మందిని రెగ్యులర్ చేయాలని వినతి పత్రం అందజేశారు.అలాగే యువగళం, పాదయాత్రలో కూడా నన్ను మీరు కలిశారు.,మంగళగిరి ప్రజా దర్బారులో కలిశారు. మీ విషయం మీద ఉన్నతాధికారులతో చర్చిస్తున్నాము త్వరలో మిమ్మల్ని పిలిచి మాట్లాడుతాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు జ్యోతి,నూకరాజు పాల్గొన్నారు


# వరద బాధితుల సహాయార్థం కొనసాగుతున్న విరాళాల వెల్లువ



**ఏలూరు/చాట్రాయి,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** వరద బాధితులను ఆదుకోవడంలో కోసం రాష్ట్ర గృహ ని ర్మాణ శాఖ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఇచ్చిన పిలుపుతో పలువురు ముందుకొ స్తునేవున్నారు. ఇందులో భాగంగా విజయవాడ వరద బాధితుల సహాయా ర్థం ముఖ్యమంత్రి సహాయనిధికి చాట్రాయి మండలం తుమ్మ గూడెం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి లక్ష రూపాయల చెక్ ను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి అందజేశారు. శుక్రవారం చాట్రాయి మండలం తుమ్మ గూడెం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి కు ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళా చెక్కును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ వరద బాధితుల కోసం ఎంతోమంది ఉదారంగా వస్తువులు, నగదు రూపేణా విరాళాలు అందించి పెద్దమనసు చాటుకున్నారన్నారు.. విరాళాలు అందజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలను మంత్రి అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ లో సిట్ ను రద్దు చేయండి..

- గత పది సంవత్సరాల నుండి రాష్ట్రం లో జరిగిన అన్ని అక్రమాలపై సిబిఐ చేత విచారణ జరిపించాలి.
- కేంద్ర హెూం శాఖ మంత్రి కి, రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు
- డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి



**అనంతపురం, సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులకు పోలీస్ వ్యవస్థను బలి చేస్తున్నరని రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు పేర్కొన్నారు.ఇప్పటికే రాష్ట్ర స్థాయి లో వివిధ విభాగాలు ఉన్నాయనీ,వాటిలో వివిధ రకాల నేరాల విచారణ కు పనిచేసే విధంగా డీజీపీ ఆ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంద న్నారు. వారు జరిగిన క్రైమ్ గురించి విచారణ జరపడానికి స్వతంత్రత ఉండేదన్నారు. కానీ 2014 నుంచి పోలీస్ అధికారులు ఎవరు స్వతంత్ర నిర్ణయం తీసుకొని పనిచేయడం లేదనీ, ఎందుకంటే శాంతి భద్రతల సమస్యల కంటే రాజకీయ సమస్యలు ఎక్కువ అయ్యాయనీ ఆందోళన వ్యక్తం చేశారు.. ప్రాంతీయ పార్టీ లలో ఆధిపత్యం కోసం ఒకరి మీద ఒకరి రాజకీయ పెత్తనం చెలయించాడానికి వివిధ విభాగాల లో పనిచేస్తున్న పోలీస్ అధికారుల ను వాడుకొని వారిని బలి చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే రాష్ట్రం లో వీరి రాజకీయాలకు ఎంతో భవిష్యత్ ఉన్న పోలీస్ అధికారులు బలి అవుతారనీ, ముఖ్యంగా దళిత బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ ఇబ్బంది పడుతున్న, వారి బాధలు వినే నాతుడు లేడన్నారు.. ఇలాంటి పరిస్థితి లో శాంతి భద్రతల అంశం పై కేంద్ర ప్రభు త్వం కూడా దృష్టి సారించి,కేంద్రీకరించాలని రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు.కోరారు. రాష్ట్రములో సిట్ ఏర్పాటు ను రద్దు చేయండి అని డా.పోతుల విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రాష్ట్రం లో గత పది సంవత్సరాలనుండి జరిగిన అక్రమాలపైన, అవినీతి పైన, కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధుల దుర్వినియోగం పైన సిబిఐ చేత విచారణ జరిపి, తప్పు చేసిన వారిని ఎన్నికల లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించే విదంగా చర్యలు తీసుకొవాలన్నారు. భవిష్యత్తు లో రాజకీయ నాయకులు అవినీతి కి, అక్రమాలకు పాల్పడ కుండా కఠినంగా వ్యవహారించే విధంగా కేంద్రం చర్యలు చేపట్టా లని డా.నాగరాజు విజ్ఞప్తి చేశారు.

# కొనకళ్లకు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం అభినందనలు



**పెడన,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఏపీ ఎస్ ఆర్ టీ సి కి నూతన చైర్మన్ గా నియమితులయిన కొనకళ్ళ నారాయణరావు ను ఎ.పి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కృష్ణాజిల్లా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. సంస్థ గౌరవాన్ని మరింత పెంచే విధంగా ఆయన పని చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గౌరీ ప్రసాద్ శివప్రసాద్ ప్రభాకర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం కాపాడదాం





**పెడన,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** సనాతన ధర్మాన్ని కాపాడుదామని శాసనసభ్యు లు కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపు నిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షు డు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఆ పార్టీ సెంట్రల్ కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ ఆధ్వర్యంలో పెడన నియోజకవర్గం గూడూ రు మండలం గూడూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ప్రభుత్వం లడ్డూలో అవశేషాలు కలపడం వలన ప్రాయ శ్చితం కోసం దేవాలయాలలో శు భ్రత కార్యక్రమం నిర్వహించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసిన జగన్మోహన్ రెడ్డి పై దాసరి సత్యనారాయణ ఫైరయ్యారు. జనసేన మండల నాయకులు తలుపుల వెంకటకృష్ణ ఊసా వెంకయ్య టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీ విద్యార్థులకు చదువుకునేందుకు మంచి అనువైన వాతావరణం కల్పించాలి

- ఆహారం నాణ్యతను పెంచాలి, ఆహార వస్తువులు, నాణ్యతను పర్యవీక్షించేందుకు ప్రత్యేక వ్యవస్థ ఉండాలి
- మెస్ కాంట్రాక్టర్ ను మార్చండి- త్రిబుల్ ఐటీ అధికారులను ఆదేశించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు/ ఏలూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** త్రిబుల్ ఐటీ లో విద్యార్థులు చదువుకునేందుకు అనువైన మంచి వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి త్రిబుల్ ఐటీ అధికారులను ఆదేశించారు. ఇటీవల త్రిబుల్ ఐటీలో ఆహార నాణ్యత, విద్యార్థుల అనారోగ్యం, విద్యార్థుల ఆందోళన, తదితర పరిస్థితులపై నూజివీడులోని మంత్రి క్యాంప్ ఆఫీసు నందు శుక్రవారం ఉదయం త్రిబుల్ ఐటీ లో అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన త్రిబుల్ ఐటీ విద్యా సంస్థలో ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోవడం, తరచూ పునరావృతం కావడం బాధాకరమన్నారు. కొత్తగా వచ్చిన డైరెక్టర్ త్రిబుల్ ఐటీ లో పరిస్థితులు సరిచేసి, పాత మెస్ కాంట్రక్టర్ ను తొలగించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆహారం తయారీకి ఉపయోగించే వస్తువుల నాణ్యత, ఆహార నాణ్యత, కిచెన్ పరిసరాలు పరిశుభ్రత, త్రిబుల్ ఐటీ లో విద్యార్థుల భద్రతా, తదితర అంశాలు పరిశీలన, పర్యవేక్షణకు ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆహారం తయారీ యంత్రాలు, మరియు తయారీలో వాడే వంట పాత్రలు, అన్నీ కొత్తవి, కొనుగోలు చేసి వాడాలని మరియు పేరున్న బ్రెండెడ్ కంపెనీ వస్తువులు మాత్రమే కొనుగోలు చేసి వాడాలని అధికారులకు ఆదేశించారు. త్రిబుల్ ఐటీ లో సిబ్బంది నియామకంలో పోలీసు వారి సహకారంతో నేర చరిత్ర లేనివారిని నియమించాలని, ఫుడ్ కోర్ట్ ,మరియు ఇతర ఆహార తయారీ మెస్, స్నాక్స్, వంటి ఆహార పదార్థాలు, మెప్మా , డ్వాక్రా గ్రూప్ వారి సౌజన్యంలో పూర్తి నాణ్యత గల ఆహారం అందించే విషయాన్నీ పరిశీలించాలన్నారు. అంతే కాక విద్యార్థులకు పూర్తి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు, సెలూన్, స్నాక్స్ షాపులు ఏర్పాటు, మరియు వాషింగ్ మిషన్ సేవలు కూడా తక్కువ ధరలకే అందుబాటులో ఉండేలా ఏర్పాటుచేయాలన్నారు. సరసమైన రేటులకు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు మరియు ఫుడ్ కమిటీలో విద్యార్థులను కూడా నియమించాలని ఆదేశించారు. ప్రభుత్వ, పారిశ్రామికవేత్తల, స్వచ్ఛంద సంస్థల సహకారంతో త్రిబుల్ ఐటీ విద్యా సంస్థను రాష్ట్రంలోనే ఒక మోడల్ గా తీరిదిద్దాలని మంత్రి డైరెక్టర్ అమరేంద్రరావు ను ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులు ,ఉపాధ్యాయులు రాజకీయాలకు తావులేకుండా పనిచేయాలని రాజకీయం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నూజివీడు త్రిబుల్ ఐటీ లో కిచెన్, మెస్ లను పూర్తి స్థాయిలో ఆధునీకరించేందుకు, ప్రతీ మెస్ పరిధిలో ఆహార నాణ్యత, తయారీ లో నాణ్యతలను పరిశీలించేందుకు అధ్యాపకులు, విద్యార్థులతో కమిటీలను ఏర్పాటుచేయాలని, కమిటీలలో విద్యార్థులకు ప్రధాన పాత్ర ఇవ్వాలన్నారు. సి.సి, కెమెరాలు ఏర్పాటు వంటి భద్రతాపరమైన ఏర్పాట్లు చేయాలనీ మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో సిప ఓ బి, ప్రసాద్, ఏ, ఓ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# బిఓఎం హౌసింగ్ ఫైనాన్స్ శాఖ ప్రారంభం






**కాకినాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలోని కాకినాడ రామారావు పేటలో హౌసింగ్ ఫైనాన్స్ శాఖను ప్రారంభించారు. ఈ శాఖను క్రెడై కాకినాడ బ్రాంచ్ అధ్యక్షుడు కె విజయ రామకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడలో ఇంటి ఇంటి నిర్మాణాలకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో ఈ బ్రాంచ్ రుణాలకు వినియోగించుకోవాలని కోరారు. జోనల్ మేనేజర్ అరుణ్ వైద్యనాథ్ మాట్లాడుతూ తమ బ్యాంకు ప్రారంభించి 90 ఏళ్ళు పూర్తయిందని 91లో అడుగు పెట్టిన సందర్భంగా కాకినాడలో ఇదే తొలి బ్రాంచ్ ప్రారంభమని చెప్పారు. కాకినాడ ప్రజలు ఇంటి రుణాలకు ఉపయోగించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి వెంకటేష్, క్రెడై సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జెడ్పీ సీఇఓగా లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ (సిఇఓ)గా వివివి ఎస్ లక్ష్మణ రావు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కాకినాడ నగరంలో ఉన్న జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన చాంబరుకు చేరుకుని బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు ఇంచార్జి జిల్లా పరిషత్ సీఇఓ పాఠంశెట్టి నారాయణరావు బాధ్యతలు అప్పగించారు. లక్ష్మణరావు డ్వామా విభాగంలోని గరివిడి క్లస్టర్లో ఏపీడిగా పనిచేస్తూ పదోన్నతిపై సిఇఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ లో ఉన్న వివిధ విభాగాల అధిపతులతోనూ ప్రజా ప్రతినిధులతో జిల్లాపై సమగ్ర విశ్లేషణ సేకరించి ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని సిఇఓ లక్ష్మణరావు తెలిపారు.ఈ సందర్భంగా సిఇఓ లక్ష్మణ రావును జిల్లా పరిషత్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు.అనంతరం సిఇఓ లక్ష్మణరావు జిల్లా కలెక్టరును కలిసేందుకు బయలుదేరారు.

# మరిడమ్మ అమ్మవారికి బంగారు పుష్పాలతో పూజలు





**పెద్దాపురం,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం శ్రీ మరిడమ్మ అమ్మవారికి బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఈవో విజయల క్ష్మి, అర్చకులు,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# పెడన పట్టణంలో ప్రత్యేక పారిశుధ్యం



**పెడన,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** స్వచ్ఛత హీ సేవ-2024 కార్యక్రమంలో భాగంగా పెడన పురపాలక సంఘం 21 22 వార్డు లలో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమ ములు నిర్వహించారు. రెడ్యూస్ రియాజ్ రీసైకిల్ పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించుట జరిగినది.ఈ కార్యక్రమమునకు పెడన మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాల్ రావు పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య యర్రా రాజా వార్డు కౌన్సిలర్ పిచ్చిక సతీష్ ఆయా వార్డుల ఇన్చార్జిలు వార్డు పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు మేస్త్రీలు ప్రజారోగ్య కార్మికులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన జి.కొండూరు విద్యార్థులు



**జి.కొండూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** విజయవాడ కేబీఎన్ కళాశాలలో గురువారం నిర్వహించిన 68వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో అండర్ 19 బాలికల విభాగంలో హ్యాండ్ బాల్ పోటీలకు రాష్ట్రస్థాయిలో ఆడేందుకు ఉమ్మడి కృష్ణా జిల్లా తరపున ఎస్ ఎస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత శుక్రవారం తెలిపారు.పదో తరగతికి చెందిన ఎన్. జాహ్నవి, ఎన్. శశి, ఎస్.ప్రియాంక, పి. కృప, సిహెచ్. యామిని హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి కృష్ణా జిల్లా తరపున రాష్ట్రస్థాయిలో పోటీపడేందుకు ఎంపికై నందుకు,విద్యార్థినులకు శిక్షణ ఇచ్చిన పిడి ఆర్.సీజర్ రెడ్డి పిఈటి మాధవరా వు లను హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయ సిబ్బంది ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, పి ఎం సి చైర్మన్ పి.మంగేశ్వరరావు, వేములకొండ అప్పారావు, వేములకొండ వెంకటేశ్వరరావు తదితరులు అభినంద నలు తెలియజేశారు.

# డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సేవలు పూర్తి ఉచితం

- రోగుల నుంచి రుసుం వసూలు చేసినట్లు ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవు
- మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు కృషిచేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**విజయవాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ పథకాన్ని పటిష్టంగా అమలుచేయడంతో పాటు వైద్య సేవలపై రోగుల నుండి ఎలాంటి రుసుములు వసూలు చేసినా ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన స్పష్టం చేశారు. డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ పథక సేవల అమలుపై శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన కలెక్టరేట్లో జిల్లా క్రమశిక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పథకం అమలుతీరుపై సమీక్షించారు. జిల్లాలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం పరిధిలోని నెట్వర్క్ ఆసుపత్రుల్లో నిబంధనలు అతిక్రమించి, వసూళ్లకు పాల్పడిన కొన్ని ఆసుపత్రులకు కలెక్టర్ డా. జి.సృజన అధ్యక్షతన క్రమశిక్షణా కమిటీ జరిమానాలు విధించడం జరిగింది. ఆసుపత్రుల వారీగా వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై వివరణ తీసుకోవడంతో పాటు ఫిర్యాదుదారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు తీసుకున్నారు. అనంతరం నిబంధనల మేరకు జరిమానాలు విధించారు. భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదులు పునరావృతం కాకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలందించాలని లేని ఎడల చర్యలు తప్పవని కలెక్టర్ పేర్కొన్నారు. రోగులకు సేవలందించే విషయంలో వైద్య మిత్రలు, టీం లీటర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్, డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. జె.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# డిటిసిగా శ్రీధర్ బాధ్యతలు స్వీకరణ..



**కాకినాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** జిల్లా ఉప రవాణా శాఖ కమిషనరుగా కె.శ్రీధర్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇంచార్జి ఆర్టీవో మురళీకృష్ణ, హరినాథ్ రెడ్డి, ఏవో, సిబ్బంది ఆధ్వర్యంలో స్వాగతం పలికి పూలు బొకేలుతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డిటిసి శ్రీధర్ మాట్లాడుతూ కర్నూలు నుండి సాధారణ బదిలీలో భాగంగా కాకినాడ జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ను అదుపు చేసేందుకు సిబ్బంది పోలీసు సహకారంతో ముందుకెళ్తామని తెలిపారు.

# నేడు వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ ప్రత్యేక పూజలు



**పెడన,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** శనివారం ఉదయం 9 గంటలకు పెడన లోని 11 వ వార్డ్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వైసిపి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరగను న్నాయి. పెడన నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు.వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. యెస్. జగన్మోహనరెడ్డి పిలుపు మేరకు నారా చంద్రబాబు నాయుడు తిరుపతి లడ్డు విషయంలో చేసిన దుష్ప్రచారానికి వ్యతిరేకంగా ప్రత్యేక పూజలు నిర్వహించబడును. పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ తప్పక హాజరు కావాలని కార్యాలయం తెలిపింది.

# క్రీడల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** గూడూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నియోజవర్గ స్థాయి క్రీడల పోటీలను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు.చదువు తో పాటు క్రీడలకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి పాఠశాల ఉపాధ్యాయులు కూటమి నాయకులు పాల్గొన్నారు,

# మెప్మా అర్బన్ మార్కెట్ ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభం





**కాకినాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకా లకు సంబంధించిన మెప్మా అర్బన్ మార్కెట్ను కాకినాడ నగరంలో ప్రారంభించారు. కాకినాడ నగరంలోని రిజర్వు పోలీసు లైన్ సమీపంలోని ఉన్న పాత మీ సేవా కేంద్రంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.నగరంలోని పలు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు ప్రియంవద ప్రారంభించారు. కాకినాడ నగర పాలక సంస్థ, మెప్మా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టీపీఆర్వో శైలజ,మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, సూపరింటెండెంట్ సతీష్,సీఓలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో జ్యూట్ బ్యాగ్ లు,నైటీలు,చీరలు,నాన్ విజ్ పచ్చళ్ళు,తినుబండారాలు,ఫినాయిల్, యాసిడ్ వంటి ఉత్పత్తులను ఉంచారు.నగర ప్రజలు ఈ అర్బన్ మార్కెట్ను సందర్శించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

# రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించాలి!!

### కరీంనగర్ కార్పొరేషన్ తరహా సేవలు రామగుండంలో సైతం అందుబాటులోకి రావాలి

### నగర మేయరుకు డిమాండ్ లెటర్ అందించిన కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్

**పెద్దవల్లి/ రామగుండం: సెప్టెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**నిరుపేదలకు రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించాలి అని, కరీంనగర్ కార్పొరేషన్ తరహా సేవలు రామగుండంలో సైతం అందుబాటులోకి రావాలి అని రామగుండంనగర మేయర్ అనిల్ కుమారుకు డిమాండ్ లెటర్ అందజేశారు 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. దహన సంస్కారాలకు సుమారు 25 నుంచి 30 వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ నిరుపేదలకు కేవలం ఒకే ఒక్క రూపాయికి ఆ సౌకర్యం కార్పోరేషన్ తరపున కల్పించాలని, వైకుంఠ రథం, పాడే...సామాగ్రి, డప్పు సప్పుళ్ళు , బియ్యం, ఇతరత్రా సామాగ్రి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక చొరవ చూపి స్థానికంగా ఉన్నటువంటి కార్పొరేట్ కంపెనీల యొక్క సిఎస్ఆర్ నిధులను వినియోగించి వసతి ఏర్పాట్లు కలిగించాలని డిమాండ్ చేశారు.



# ఆచార్య కొండా లక్ష్మణ్ కి ఘన నివాళు లర్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**జగద్గిరిగుట్ట సెప్టెంబర్ 27 (వార్తాప్రభ) :** స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ కోసం సర్వస్వం దార పోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్టలో దత్తాత్రేయ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. అనంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు. తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన సేవలు నిరంతరం గుర్తుండాలన్న లక్ష్యంతోనే ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గణేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణగౌడ్, రషీద్, రవీందర్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, బుచ్చిరెడ్డి, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, రామకృష్ణ, భరత్, మురళి, శ్యామ్, మహిళా నాయకురాలు కౌసల్య, స్వాతి మరియు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఆదినారాయణ మృతికి టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27 (వార్తాప్రభ)** : ఈటీవీ హైదరాబాద్ బ్యూరో చీఫ్ ఆదినారాయణ మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం తెలియజేసింది. వృత్తి ధర్మం విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించే ఆదినారాయణ వ్యక్తిత్వం ఆదర్శమని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జర్నలిస్టు వృత్తిని నిబద్ధతతో నిర్వహించి జర్నలిజానికి మరింత పవిత్రతను తీసుకువచ్చిన ఆదర్శ జర్నలిస్టు అని,ఈటీవీ తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్ గా ఆయన అనేక మంది ప్రశంసలు అందుకున్నారని కొనియాడారు. మీడియా రంగంలో ఉజ్వల భవిష్యత్తు గల జర్నలిస్టు అతి చిన్న వయసులోనే అకాల మరణం చెందడం చాలా బాధాకరమని పేర్కొంటూ,అతి చిన్న వయసులోనే చాలా పెద్ద బాధ్యతలు నిర్వహించిన నారాయణ మృతికి సంతాపం తెలియజేస్తూ,అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-.కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



**శేర్లింగంపల్లి,సెప్టెంబర్ 27 (వార్తాప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం దగ్గర 109 వ జయంతి సందర్భంగా స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ కి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన 122 డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగాకార్పొరేటర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వాళ్ల కోసం తన జీవితాంతం పోరాటం చేశాడని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ కోసం తను ఎనలేని పోరాటం చేశారని,పదవి.. ప్రాంతమా అని ఎంచుకోవలసి వచ్చినప్పుడు తెలంగాణ వైపే నిలుచుని తన పదవిని సైతం వదులుకున్నారని తెలంగాణ ఉద్యమానికి తన జీవితం త్యాగం చేసిన త్యాగశీలి అని కొని ఆడారు. భావితరాలు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,ఎర్రబెల్లి సతీష్ రావు, నిమ్మల సంతోష్ రావు, జగదీష్ గౌడ్,వేముల ఆంజనేయులు,పర్వతాల సతీష్ కుమార్, కొండలరావు,ప్రవీణ్, విక్రమ్,రమేష్ రావు,రమణారెడ్డి, రవీందర్ రావు,సాయి,బాబు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్,జగన్, హరీష్, రవి,రాము,ఎల్లేష్,రవి, మాధవి రెడ్డి,లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అందిన కాడికి దోచుకుంటున్న మెడికల్ మాఫియా!!

■ ఆర్థికంగా బ్రతికుండగానే చంపేస్తున్న మందుల రేట్లు ■ సామాన్యుడి జేబులపై ప్రైవేట్ ఆస్పత్రుల దేగ కన్ను ■ మందులు, మెడికల్ టెస్టులపై 300% లాభాలు ■ ఎమ్మార్పీ ధరలపై ఒక్క రూపాయి తగ్గని ఫార్మసీ ■ కానరాని స్థితిలో అధికారులు... పర్యవేక్షణ... నిఘా




**పెద్దవల్లి/ సెప్టెంబర్ 27: (వార్తాప్రభ ప్రతినిధి)** అందిన కాడికి దోచుకుంటున్నది మెడికల్ మాఫియా. ఆర్థికంగా సామాన్యుడిని బ్రతికుండగానే చంపేస్తున్నవి మందుల రేట్లు. ఎక్కువ ఎమ్మార్పీ ధరలు కలిగిన మందులను రిఫర్ చేస్తూ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు ఆరోగ్యం పేరిట దోచుకుంటూ కోట్లాది రూపాయలు గడిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన పట్టణాలలో ఈ మాఫియా మరింత పెట్రేగిపోతున్నది. ఇక గోదావరిఖనిలో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందని తీవ్రమైన ఆరోపణలు ఘాటుగా వినిపిస్తున్నాయి. ఎండాకాలం, వానకాలం, చలికాలం సీజన్ల మాదిరి జ్వరాలు వచ్చే సీజన్ ఇక ప్రైవేట్ ఆసుపత్రులకు కాసుల వర్షం కురిపిస్తున్నది. ఉదాహరణకి సెలైన్ ఐ. వి. సెట్ ధర 50 రూపాయల కంటే ఎక్కువ ఉండదు. కానీ ఆ ప్రైవేట్ ఆసుపత్రిలో మాత్రం 350 నుంచి 400 రూపాయల వరకు ఎమ్మార్పీ ధర ఉంటుంది. ఇన్ పేషెంట్ గా జాయిన్ అయిన రోగికి మెడికల్ బిల్లులో డిస్కౌంట్ ఇచ్చినట్లు సినిమా చేస్తారు. అసలు కథ మెడికల్ టెస్టులు మందులలోనే ఉంటుంది. ఒక్క రూపాయి అంటే రూపాయి కూడా మెడికల్ బిల్లులలో తగ్గే ప్రసక్తే లేదని ముఖం మీదే చెప్పేస్తారు. చికెన్ గున్యా, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో బాధపడే రోగులను దోమల వలె రక్తం పీలుస్తున్నారు మెడికల్ మాఫియా. ఎవడికి ఏమైతే మాకేంటి... మాకు డబ్బులు వచ్చాయా... అడ్డగోలు బిల్లులు దండుకున్నామా... అనేది మాత్రమే ఆలోచన చేస్తూ ఆసుపత్రులను నిర్వహిస్తున్నారు. ఇన్ని వేల రూపాయల బిల్లులు ఏంటని ఎవరైనా ప్రశ్నిస్తే... ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బంది వారిని డబ్బులు లేనివాళ్లు సర్కారుకు దవాఖానకు వెళ్లకుండా ప్రైవేట్ ఆస్పత్రికి ఎందుకు వచ్చారు అని పలు మాటలతో రెచ్చగొడతారు, హింసిస్తారు. జ్వరం మందులు తిప్పి కొడితే 1000 రూపాయలు కూడా కావని అలాంటిది 5000 రూపాయల వరకు మందులు రాస్తూ 300 నుండి 400% అధిక లాభాలు గడిస్తున్నారని ప్రజల తీవ్ర ఆరోపణ ఆవేదన. ఇక అధికార యంత్రాంగం 365 రోజుల్లో ఒక్కరోజు కూడా పర్యవేక్షించి నిగా పెట్టి తనిఖీ నిర్వహించి ఆసుపత్రిలు సీజ్ చేయడం అధికంగా ఎమ్మార్పీ ధరలు కలిగిన మందులను రిఫర్ చేసే మందుల దుకాణాలను సీజ్ చేయడం వంటి చర్యలు కనిపించడం లేదు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజాపాలన అందిస్తున్నామని చెబుతున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజలను అడ్డగోలుగా దోచుకుంటున్న మెడికల్ మాఫియాకు అడ్డుకట్ట వేసి ఆరోగ్యం కోసం ఆర్థికంగా చచ్చిపోతున్న సామాన్యుడిని బ్రతికించాలని డిమాండ్ వ్యక్తం అవుతున్నది.




# తెలంగాణ ఉద్యమకారుడు బాపూజీ!!

■ నిజాం నిరంకుశ ఉద్యమం పోరాట యోధుడు కొండా ■ రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్

**పెద్దపల్లి/ రామగుండం: సెప్టెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ ఉద్యమకారుడు, నిజాం నిరంకుశ ఉద్యమం పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు రామగుండం కమిషన్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన సీపీ మాట్లాడుతూ..... బాపూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పాటుపడిన నాయకులు అని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు. జయంతి వేడుకలలో పలువురు పోలీస్ కమిషనరేట్ అధికారులు పాల్గొన్నారు.



# చేర్చి గాగ్గిల్లాపూర్ లో త్రాగునిటీ, రోడ్ల పనులు ప్రారంభం



**దుండిగల్ సెప్టెంబర్ 27 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండగల్ మున్సిపాలిటీ చేర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్లో త్రాగునిటీ, రోడ్లు, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం (బాత్రూం ల) మరమత్తు కు 15 లక్షల రూపాయలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి పనులు ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాల నుండి చేర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ బస్తీ వాసలు త్రాగునీరు, సక్రమంగా రోడ్లు, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం (బాత్రూంలు ) లేక ఇబ్బందులు ఎదురుకుంటున్న కాలానివాసులు దుండిగల్ మైనారిటి సెల్ అధ్యక్షులు ఎండీ నయీమ్ పాషా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ హన్మంత్ రెడ్డి తో బస్తీ వాసుల సమస్యలు చెప్పడంతో, మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 15లక్షల రూపాయల తో నిధులు మంజూరు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు ప్రజల పక్షాన పనిచేస్తుంది అని తెలిపారు. చేర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ లో ఎదురుకుంటున పలు సమస్యలు దుండిగల్ మైనారిటి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నయీమ్ తనతో చెప్పడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి-బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు యం. నవీన్ రెడ్డి, చేర్చి గాగ్గిల్లాపూర్ సీనియర్ నాయకులు వై. శ్రీకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పద్మారావు, విజయ్, సంజీవరెడ్డి, మైనారిటీ నాయకులు. సమీర్ కాన్, ప్రభాకర్, రాజీవగాంధీ నగర్ సీనేయర్ నాయకులు సైయాద్ అబద్దుల్ రహేమాన్(బాబు), అబద్దుల్ రాఫ్, మహమ్మద్ పాషా(లాలు), సైయాద్ యూసఫ్ యుదీన్, దుండిగల్ మహిళా జనరల్ సెక్రెటరీ ఇర్ఫానా సుల్తానా, నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు

■ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 27 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామం లో రూ. 50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం డిఈ విశాలాక్షి మరియు కాలనీ వాసులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,సీనియర్ నాయకులు రాజు నాయక్,శేఖర్, రంగస్వామి,మురుగ,పల్లపు చంద్రమౌళి,నరసింహ,చిన్న,విక్రమ్ స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభ

## హైదరాబాద్

# కలెక్టర్ సార్ ప్రాబ్లం సాల్వ్ చేయండి!!

### జాబ్ ఆపర్చునిటీ అందించండి

### కలెక్టరుకు అనాధ బాలికలు శివాని, శిల్పాని విజ్ఞప్తి

**పెద్దపల్లి/ రామగుండం: సెప్టెంబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**కలెక్టర్ సార్ ప్రాబ్లం సాల్వ్ చేయండి అని అనాధ బాలికలు శివాని, శిల్పాని కలెక్టరును విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆ బాలికల దీనగాధను తెలియజేస్తూ ఆపదలో ఆదుకున్న తమ సోదర సమానులు నిమ్మరాజుల రవితో కలిసి విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. వైద్య కోర్సులో నర్సింగ్ పూర్తి చేసి ట్రైనింగ్ సైతం ముగించుకున్న తమకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. గత ప్రభుత్వంలోని నాటి మంత్రి కేటీఆర్ హామీ మేరకు ఉద్యోగ అవకాశం లభిస్తే తమ కాళ్ళపై తాము నిలబడి సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం కలుగుతుంది అని తెలిపారు.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయండి

### జోనల్ కమిషనర్, కార్పొరేటర్లతో కలిసి అభివృద్ధి, స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే గాంధీ సమావేశం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 27 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన పీ.ఏ.సి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది,అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని,పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,అదేవిధంగా మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని,శ్రీదేవి థియేటర్ నుండి అమిన్ పూర్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని,పాపిరెడ్డి కాలనీ నుండి జోనల్ కార్యలయం కు కలిపే లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,గంగారాం హనుమాన్ దేవాలయం ప్రధాన రహదారి నుండి అపర్ణ వరకు లింక్ రోడ్డు పనులు త్వరితగతిన ప్రారంభంయ్యేలా చూడలాని,ప్రజఅవసరాల దృష్ట్యా లింక్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని,కూడలి ల సుందరి కరణ చేపట్టాలని,గుర్రపు డెక్క ను వెంటనే తొలగించాలని, చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని,స్మశాన వాటికల ను అభివృద్ధి చేయాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటికలను త్వరితగతిన పూర్తి చేయాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని,అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. వర్షాల వలన దెబ్బతిన్న రోడ్ల ను వెంటనే పునరుద్ధరించాలని,కాలనీలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని,రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని,పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదరాం మరియు మట్టి కుప్పలను వెంటనే తొలగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. పై అంశాల పై జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ రథోత్సవంలా పాల్గొన్న వారికి పురస్కారాలు అందజేత

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27 (వార్తాప్రభ) :** సెప్టెంబర్ 22 విశ్వకర్మ భగవాని రథోత్సవాన్ని పురస్కరించుకొని ఊరేగింపు కార్యక్రమం జరిగింది. అనంతరం యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ ఆచార్య ఆధ్వర్యంలో యూత్ కమిటీ వారిని, విశ్వకర్మ రథోత్సవంలో పాల్గొన్న వారిని శుక్రవారం ఘనంగా ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మను మయ త్వష్ఠ శిల్పి విశ్వజ్ఞ వంటి ఋషి పాత్రలో పోషించిన ముద్దులొలికే చిన్నారులను ముందుగా పురస్కాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మశ్రీ కన్నె కంటి మల్లేష్ ఆచార్య, మండల అధ్యక్షులు బాల బ్రహ్మఆచార్య, రాజు ఆచార్య, ఎస్ ఆర్ శ్రీనివాస్ ఆచార్య, ఎం.వి ప్రవీణ్ కుమార్ ఆచార్య, కమిటీ సభ్యులురామ్మూర్తి ఆచార్య, శివ ఆచార్య, శ్రీనివాస్ ఆచార్య, మధు ఆచార్య, దశరద్ చారి, యూత్ కమిటీ సభ్యులు నెమోజు వెంకట్ ఆచార్య, ఎస్ బజరంగ్ ఆచార్య, డి శివ ఆచార్య, ఎస్ శివ ఆచార్య, శ్రీకాంత్ ఆచార్య, వెంకటేష్ ఆచార్య, సురేష్ ఆచార్య, మోహన్ ఆచార్య,సిద్దు ఆచార్య,శివ ఆచార్య, ఉదయ ఆచార్య, జ్ఞానేశ్వర్ ఆచార్య, ప్రభు చారి లక్ష్మణ్ చారి పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## జగన్ తిరుమల పర్యటన రద్దు.. అదే కారణమా?

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తిరుమల పర్యటన రద్దయింది. ఆయన ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల నూనెలు, కొవ్వులు కలిశాయనే ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించింది. ఈ నేపథ్యంలో జగన్ తిరుమల పర్యటనకు రావాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 27 సాయంత్రం 4 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు తిరుమలకు చేరుకోవాల్సి ఉంది. రాత్రికి తిరుమలలోనే నిద్ర చేసి సెప్టెంబర్ 28న ఉదయం శ్రీవారిని దర్శించుకునేలా జగన్ ప్రోగ్రామ్ ఖరారైంది. అయితే జగన్ తిరుమల దర్శనానికి ముందు ఆయన నుంచి డిక్లరేషన్ తీసుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుమల దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్యమతస్తులు ఎవరైనా శ్రీవారి దర్శనానికి వచ్చే ముందు తప్పనిసరిగా తమకు శ్రీవారిపై అచంచల విశ్వాసం ఉందని పేర్కొంటూ డిక్లరేషన్ పై సంతకం చేయాల్సి ఉందన్నారు. మరోవైపు తిరుమల తిరుపతి దేవస్థానమ్స్ (టీటీడీ) అధికారులు సైతం జగన్ నుంచి డిక్లరేషన్ నుంచి తీసుకోవాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇంకోవైపు సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 24 వరకు తిరుపతిలో సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలకు ఆస్కారం లేదని పోలీసులు ఆంక్షలు విధించారు. నిబంధనలు మీరితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు జగన్ తిరుమలకు వస్తే అడ్డుకోవడానికి పలు హిందూ సంఘాలు సైతం సిద్ధమయ్యాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అనవసరమైన గొడవలు, ఆందోళనలకు తావివ్వకూడదనే ఉద్దేశంతోనే జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారని చెబుతున్నారు. మరోవైపు జగన్ శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ పై సంతకం చేయాల్సి ఉంటుంది. సంతకం చేయడానికి ఇష్టపడకపోతే ఆయనను దర్శనానికి అనుమతించబోరని సమాచారం. ఈ నేపథ్యంలోనే జగన్ తన పర్యటనను రద్దు చేసుకున్నారని అంటున్నారు. కాగా తన పర్యటన రద్దుపై జగన్ మీడియాతో మాట్లాడతారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి

## దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పరిశీలన



**కంకిపాడు సెప్టెంబర్ 27 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడు లోని శివాలయములో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గుడి ప్రాంగణంలో చేయవలసిన ఏర్పాట్లను ఉత్సవ కమిటీ ప్రతినిధులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి హరికృష్ణ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు పై చర్చించి ఏర్పాట్లు చేసి ఘనంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు రోహిణి, రాజా, పులి శ్రీను, రమణ, జయ ప్రకాష్, వెంకట్, విక్రం, నాగేశ్వరరావు, ఆలయ పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు

పరీక్షలంటే పిల్లలకీ కాదు టీచర్లకీ కూడా
వారం వారం అదే పనిగా చదివించినా
రాయించినా నేలకోక్కసారో పక్షానికో
పేట్టే పరీక్షాలలో పిల్లలు తేలిపోతుంటారు
ఒక్కోసారి పోలంలో పిచ్చి మేలకలు
మేలిచినట్లు వుండే వారి రాతలు చూస్తే
వీరికేనా మనం చదువు చేప్పిందనిపిస్తుంది
అమ్మో కోందరి పిల్లల పేపర్లనీ చూస్తే
మనం ఏ పరాయి భాషావాడికీ
చదువు చేప్పామా....అనిపిస్తుంది
అతికోద్దీ మంది జవాబు పత్రాలే
కవిత్వం చదివినంత ఆనందనిస్తాయి
మబ్బులో లేని చినుకు నేల రాలుతుందా
మేదడులో లేని జ్ఞానం కాగితం పై నిలుస్తుందా
పరీక్షలంతే ఊహలకు దారులులేని నాడు
ముఖం పై కాంతులు విహీనమవుతాయి
పరీక్షలంటే కాదు పాఠాల సంకలనం
తేలివి తేటలకు కాదు వ్యవకలనం
అయినా వజ్రాలను సానబేట్టినట్లు
కనకాన్ని కాల్చి కోలిచినట్లు
పరీక్షలను ఎదుర్కోంటేనే జీవితం మేరిసేది
మనిషిలో పేరుగుతున్న జ్ఞానాన్ని
ఎంచేదీ తూచేది పరీక్షలే కదా
కోన్ని పరీక్షలు మనల్ని వేలిగిస్తాయి
కోన్ని పరీక్షలు మనల్ని నిలబేడతాయి
బడిలో నైనా జీవితంలో నైనా ఇంతే

**- డా. ఐ.చిదానందం , రంగారెడ్డి జిల్లా**

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్ ను ఘనంగా సత్కరించిన పేరాబత్తుల రమణ

### 48వ డివిజన్ నాయకులతో ఎంఎస్ బేగ్ పరిచయ కార్యక్రమం





**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 27 : (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వ వందరోజుల పాలన సందర్భంగా 48వ డివిజన్ కి విచ్చేసిన తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్ ను 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఘనంగా స్వాగతించి సత్కరించారు. శుక్రవారం చిట్టినగర్ సెంటర్లోని 48వ డివిజన్ టిడిపి కార్యాలయానికి వచ్చిన ఎమ్మెస్ బేగ్ స్థానిక నాయకులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల నోట ఇది మన మంచి ప్రభుత్వం అనిపించుకునే రీతిలో పాలన సాగిస్తోందని ప్రశంసించారు. ఈ వందరోజుల పాలనపై ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతుందని చెప్పారు. వరదల సమయంలో చంద్రబాబు చేసిన నిర్విరామ సహాయ కార్యక్రమాలను ప్రజలంతా మెచ్చుకుంటున్నారని ఆయన అన్నారు. తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను నెరవేర్చిందని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 3000 నుంచి 4 వేల రూపాయలకు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు . అలాగే అన్న క్యాంటీన్ ద్వారా పేదల ఆకలి తీర్చుతోందని చెప్పారు. 16 వేలకు పైచిలుకు పోస్టులతో మెగా డీఎస్సీ ని ప్రకటించిందని చెప్పారు. రానున్న దీపావళికి మహిళలకు ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకాన్ని ప్రారంభించనున్నారని చెప్పారు. బుడమేరుకు వచ్చిన వరదల్లో 74 ఏళ్ళ వయసులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు 18 ఏళ్ల కుర్రాడిలా ఎంతో చురుకుగా వ్యవహరించి ప్రజలతో మమేకమై వారికి అండదండగా నిలబడ్డారని కొనియాడారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని , పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి, తెలుగుదేశం నాయకులు బుద్ధ వెంకన్న ఎంఎస్ బేగ్ ల నాయకత్వంలో తాము ప్రజల అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము, పిల్లా వెంకన్న, తమ్మిన సోమేశ్, చొక్కర అప్పారావు, గుండాల నాని, గుండపు మహేష్, తుపాకుల రామకృష్ణ ,ఎస్కే సుభాని, ఎస్కే నాగూర్, ముచ్చుపల్లి శ్రీను, నెర్జి పోలయ్య, పొట్నూరి జోగేష్, నెర్జి రామారావు, తెలుగుదేశం నగర నాయకులు సారిపల్లి రాధాకృష్ణ, దనేకుల సుబ్బారావు, బెవర సూర్యనారాయణ, బెవర సాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కార్పొరేషన్ లో కేవలం పద్మశాలీలనే డైరెక్టర్లుగా నియమించాలి

### సీఎం చంద్రబాబుకు పద్మశాలి యువసేన నాయకులు రవికిరణ్ వినతి




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27:(వార్తా ప్రభ ప్రతినిధి)** పద్మశాలి కార్పొరేషన్ లో కేవలం పద్మశాలి కులస్తులనే డైరెక్టర్లుగా నియమించాలని ,అయితే 15 మంది డైరెక్టర్లలో ఇరువురిని దేవాంగ కులానికి చెందిన వారిని నియమించారని వారి బదులుగా పద్మశాలీలనే నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లకు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికిరణ్ మునగాల ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గా మా పద్మశాలి బిడ్డ నందం అబద్దయ్యను నియమించడం అభినందనీయమని అన్నారు. అలాగే 15 మంది డైరెక్టర్ల నియామకంలో మా పద్మశాలీలు 13 మంది ఉన్నారని, మిగతా ఇద్దరూ దేవాంగ కులానికి చెందిన వాళ్లు మా పద్మశాలి కార్పొరేషన్ లో డైరెక్టర్లుగా నియామకం చేయడం జరిగిందన్నారు. పద్మశాలి కార్పొరేషన్ అని చెప్పి వేరే కులం వాళ్ళని నియమించడం సమంజసం కాదని పేర్కొన్నారు. పద్మశాలి కార్పొరేషన్లో మొత్తం పద్మశాలీలని తీసుకొనవలసిందిగా కోరారు. అలాగే ఉత్తరాంధ్రలో లక్షల మంది పద్మశాలియులు ఉన్నారని, అక్కడివారికి కూడా పద్మశాలి కార్పొరేషన్ లో అవకాశం కల్పించాలని పేర్కొన్నారు.

## వన్ ట్రాఫిక్ ఎ.సి.పి గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏ.సి.పి. పి. రామచంద్రరావు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపథ్యంలో డి.ఎస్.పి. పి.రామచంద్ర రావు ని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ నందు వన్ ట్రాఫిక్ ఏ.సి.పి.గా నియమించినారు. ఈ సందర్భంగా వన్ ట్రాఫిక్ ఏ.సి.పి. కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం లో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ని ఏ సి పి రామచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిసినారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాల తరలింపుకు చర్యలు- జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం సెప్టెంబర్ 27, ( వార్త ప్రభ ప్రతినిధి )**మచిలీపట్నం జిల్లాలోని వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్) తరలింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా పంచాయతీ అధికారిణి జె అరుణ, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజుతో సమావేశమై ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్) తరలింపుపై చర్చించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాలు, పట్టణాలలోని గృహాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ షాపులు, ఎలక్ట్రికల్ వస్తువుల అమ్మకపు షాపుల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించాలని ఇటీవల మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల వివరాలపై కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. జిల్లాలో మొత్తం 497 గ్రామపంచాయతీలతో పాటు పట్టణ స్థానిక సంస్థలు మచిలీపట్నం, పెడన, గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప మున్సిపాలిటీల నుంచి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరిస్తూ ఉన్నామని, ఇప్పటివరకు దాదాపు 1.5 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించినట్లు జిల్లా పంచాయతీ అధికారిణి కలెక్టర్కు వివరించారు. సేకరించిన మొత్తాన్ని మండలంలోని పోతేపల్లి వద్ద నిల్వ చేయాలని, అక్కడనుంచి రీసైక్లింగ్ కోసం సంబంధిత పరిశ్రమకు పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఇకనుండి నిరంతరంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించేందుకు వీలుగా మేజర్ పంచాయితీల్లో కియోస్క్ లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

## గురుకులంలో విద్యార్థులకు సిఐ వేమారెడ్డి సూచనలు




**చేజర్ల సెప్టెంబర్ 27 (వార్తాప్రభ)** జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు చేజర్ల మండలంలోని ఆదురుపల్లిలోని గురుకులంలో సంగం సీఐ వేమారెడ్డి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ వేమారెడ్డి మాట్లాడుతూ మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఆకతాయిలు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. చేజర్ల ఎస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ మొబైల్ ద్వారా ఉపయోగాలు ఉన్నట్టే వాటి ద్వారా ప్రమాదాలు కూడా ఉన్నాయని మొబైల్ వాడకంను విద్యార్థులు వీలైనంతవరకు తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపల్ శైలజ వైస్ ప్రిన్సిపాల్ నాగలలిత ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో ప్రమాదం లో వ్యక్తి మృతి నలుగురికీ తీవ్ర గాయాలు!!!



**మచిలీపట్నం సెప్టెంబర్ 27, ( వార్త ప్రభ ప్రతినిధి ):**మచిలీపట్నం రెండో డివిజన్ పరిధి పివిఆర్ మాల్ ఎదురు రోడ్డు ప్రమాదం. పిండివారి పాలెం కు చెందిన సిరివెళ్ల వెంకయ్య (65) మృతి, నలుగురికి తీవ్ర గాయాలు. శుక్రవారం తెల్లవారుజామున రాబర్ట్ సన్ పేట లోని కోనేరు సెంటర్ దగ్గర మార్కెట్లో కూరగాయలు విక్రయించుటకు రైతులు పిండి వారి పాలెం నుండి మచిలీపట్నం మార్కెట్ కు ఆటోలో వెళుతున్నారు. బందరు రెండో డివిజన్ రాత్రి సమయం కావటంతో రోడ్డు నిర్మానుషంగా జనసంచారం లేకుండా ఉంది. కూరగాయల విక్రయించు రైతులు ఎక్కిన ఆటో డ్రైవర్ కటిక చీకటిగా ఉండటంతో పశువులు(గేదెలు) సంచరించడానికి గమనించలేదు. ఇంతలో ఆటోకి గేదె అడ్డు రావటంతో ఆటో గేదెను ఢీ కొట్టి పక్కకు పడిపోయింది దీనిలో ఒక వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన క్షతగాత్రులు రోడ్డుపై పడి ఉన్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను హుటాహుటిన 108 వాహనం లో బందరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వెంకయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. చిలకలపూడి ఎస్ఐ సుబ్రమణ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బృందావన్ కాలనీలో రు.19.7 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు

### 45 డివిజన్ టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 27: (వార్తా ప్రభ ప్రతినిధి )**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 45వ డివిజన్ బృందావన్ కాలనీకి కరెంట్ ఆఫీస్ రోడ్డుకు అనుసంధానంగా 19.7 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డును నిర్మించనున్నట్లు 45 వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ చెప్పారు. శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ డివిజన్ సమగ్ర అభివృద్ధికి విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ,పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి నాయకత్వంలో తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. డివిజన్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, ఎన్ డి ఏ కూటమి నాయకులు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ బుచ్చిబాబు, స్థానిక నాయకులు వెంకటయ్య, అబ్రహం, శివ ,కాంట్రాక్టర్ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న చంద్రబాబు పాప ప్రక్షాళనకు పూజలు- మల్లాది విష్ణు

**విజయవాడ పశ్చిమసెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో



భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తిరుమల లడ్డూ ప్రసాదంపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు ఆరోపించారు. తిరుమల పవిత్రతను, ప్రసాదం విశిష్టతను అపవిత్రం చేసిన చంద్రబాబు పాపానికి ప్రక్షాళనగా.. ఈనెల 28 న రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో పూజలకు పార్టీ అధిష్టానం పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం 9.30 గంటలకు సత్యనారాయణపురం గాయత్రీ కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన ఉన్న ఆంజనేయస్వామి ఆలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించారు. కావున భక్తులు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మంత్రి ఆనం

**అనుమసముద్రంపేట సెప్టెంబర్ 27 (వార్తాప్రభ)** అనుమసముద్రం గ్రామానికి చెందిన పాణెం మాలాద్రి అనే వ్యక్తికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఆరోగ్యం సరిగా లేక గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న పాణెం మాలాద్రి గ్రామ టిడిపి నాయకుడు పులిమి సుధాకర్ రెడ్డి కి తెలియజేయడంతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ద్వారా 1,18,151 రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు ఈ మేరకు ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు సీఎం సహాయ నిధి ద్వారా చెక్కును అందజేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి మాలాద్రి కృతజ్ఞతలు తెలియజేశారు.



## టి.సి.ఎస్ ఇంటర్వ్యూలకు అర్హత సాధించిన శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ విద్యార్థులు.



**చల్లపల్లి: అవనిగడ్డ: సెప్టెంబర్ 27(వార్తాప్రభ ప్రతినిధి)** ఈనెల 16వ తేదీ విజయవాడలో నిర్వహించిన టిసిఎస్( ఎన్ క్యూ టి) పరీక్షకు రెండవ విడతలో శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ విద్యార్థులు 30 మంది హాజరు కాగా ఈరోజు అందిన ఫలితాలలో 25 మంది విద్యార్థులు 60 శాతం మార్కుల కన్నా ఎక్కువ మార్కులు సంపాదించి ఇంటర్వ్యూలకు అర్హత సాధించారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యేందుకు గాను కళాశాల యాజమాన్యం నెల రోజులపాటు చల్లపల్లి లోని తాట్ వేవ్ సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ సాఫ్ట్వేర్ కంపెనీలో ప్రత్యేక శిక్షణ ఇప్పించి కాలేజీ బస్సులో పరీక్షకు పంపించారు. ఇంటర్వ్యూలకు అర్హత సాధించిన విద్యార్థులను కాలేజ్ సెక్రటరీ కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీం, కంప్యూటర్ లెక్చరర్ పంచకర్ల శంకర్, కాలేజ్ అధ్యాపకులు, సాఫ్ట్వేర్ కంపెనీ ప్రతినిధులైన ముమ్మారెడ్డి హరీష్, అంబటి రాజేంద్ర పాల్గొన్నారు

## ,దేవుళ్ళు,మతాల పేరుతో లబ్ది పొందుతున్న రాజకీయ పార్టీలు

**కమ్యూనిజం అజిరామరమైనది**

**సిపిఐ ప్రకాశం జిల్లా వర్క్ షాప్ ను ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య**





**కనిగిరి సెప్టెంబర్ 27 వార్తా ప్రభ ప్రతినిధి** దేవుళ్ళు, మతాలు పేరుతో లబ్ధి పొందుటకు రాజకీయ పార్టీలు చేస్తున్న ఆలోచనలు దుర్మార్గమని, పాలకులు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. మండల కేంద్రమైన పామూరు పట్టణం నెల్లూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన డివి మనోహర్ బిల్డింగ్ (నీరుకట్టు మస్తాన్ నగర్) లో మూడు రోజులు పాటు జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకాశం జిల్లా వర్క్ షాప్ ను శుక్రవారం ఈశ్వరయ్య ప్రారంభించారు. సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఈశ్వరయ్య మాట్లాడుతూ కల్తీ లడ్డు పేరుతో రాష్ట్ర సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. సిద్ధాంతాలు, విలువలు లేని పార్టీలు పాలించడం ప్రజల దురదృష్టం అన్నారు. 145 కోట్లు జనాభా కలిగిన దేశంలో 54 శాతం సంపద వందమంది చేతుల్లో కేంద్రీకృతమైనదన్నారు. నూటికి 87 శాతం ప్రజలు సృష్టించిన సంపద బడా కార్పొరేట్ సంస్థల చేతికి వెళ్ళిందన్నారు. దేశ పాలకులు బడా పారిశ్రామికవేత్తలకు దాసోహలయాలని విమర్శించారు. సిద్ధాంతాల కోసం పార్టీలు మారడం లేదని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలు మారడం నాయకులకు పరిపాటైపోయింది న్నారు . లెఫ్ట్ పార్టీల బలం బలహీనపడటం వల్ల దళిత, మైనార్టీ, పేద ప్రజలకు దేశంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. కమ్యూనిజం అజిరామరమైనదని, ప్రపంచంలో పేద, ధనిక తారతమ్యాలు, కులమత ద్వేషాలు ఉన్నంతవరకు మార్క్సిజం ఉంటుందన్నారు. మూడు రోజులపాటు వర్క్ షాప్ లో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు చక్కగా విని తమ మండలాలకు వెళ్లి కమ్యూనిస్టు పార్టీ బలోపేతమునకు విద్యార్థి, యువతను మహిళలను ఉద్యమాలకు తయారు చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ వ్యయ, ప్రయాసలతో వర్క్ షాప్ ను నిర్వహించడం జరుగుతున్నదని, మూడు రోజులపాటు ఉండుటకు వసతులు ఏర్పాటు చేశామని, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరు క్లాసులను సద్వినియోగించుకోవలసిందిగా కోరారు. ముందుగా భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను సీనియర్ నాయకులు సయ్యద్ మౌలాలి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, మాజీ జిల్లా కార్యదర్శి ఎం వెంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాసులు, జిల్లా నాయకులు జిల్లా నాయకులు నాసరయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యపై అవగాహన అవసరం

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):–** స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో శుక్రవారం నాడు అకడమిక్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కెరీర్ కౌన్సిలింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా విదేశీ విద్యను అభ్యసించాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విదేశీ విద్యకు అవసరమైన పోటీ పరీక్షలలో ఎలా విజయం సాధించాలి,భవిష్యత్తులో స్థిరపడాలంటే ఎలాంటి విద్యను అభ్యసించాలి, రుణ సదుపాయాలతో ఎలా విదేశీ విద్యను పూర్తిచేయాలి అనే అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ మీకు ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ జీ వి జై కిషన్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్, మోహన్ కృష్ణ ప్రొఫెసర్ రవికుమార్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పరిశుభ్రమైన, కాలుష్యం లేని వాతావరణం నేటి సమాజానికి అందాలి

### “అనురాగ్” డాక్టర్ రామ్ ”స్వచ్ఛత హీ సేవ” కార్యక్రమములో “అనురాగ్” ప్రత్యేక అవసరాల పిల్లలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 27, ( వార్త ప్రభ ప్రతినిధి ):** యెల్లారెడ్డి గూడ లో కల “అనురాగ్ పాఠశాల మానసిక దివ్యాంగులు” స్వచ్ఛత హీ సేవ కార్యక్రమమును స్వచ్ఛతా ప్రతిజ్ఞ అయిన“స్వచ్ఛతా హి సేవా” కార్యక్రమంలో భాగంగా పరిసరాలు మరియు సమాజంలో పరిశుభ్రత మరియు పరిశుభ్రత విలువలను కాపాడుతానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. వ్యర్థాలను తగ్గించడానికి, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి మరియు అందరి శ్రేయస్సు కోసం స్వచ్ఛమైన వాతావరణాన్ని పెంపొందించడానికి నేను కృషి చేస్తాను.



కలిసి, రాబోయే తరాలకు పరిశుభ్రమైన, పచ్చటి మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పని చేద్దాం అనే ప్రతిజ్ఞ తో ప్రారంభించారు.ఇందులో భాగంగా అనురాగ్ పరిసర ప్రాంతములను పరిశుభ్రం చేసి మేము సైతం అని ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు దేశంలో పరిశుభ్రతను పెంపొందించడానికి భారత దేశం చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ కార్యకమాములో పాల్గొనడం దేశ పౌరులుగా మన అందరి కర్తవ్యమని డాక్టర్ రామ్ తెలిపారు. వృక్షో



రక్షిత రక్షితః అను నానుడి మనకందరికీ తెలుసునని వృక్షాల వలన మనకందరికీ ఆక్సిజన్ అందుతున్నదని కానీ ప్రస్తుత నాగరికరణమువలన బావి తరాలకు పరిశుభ్రమయిన కాలుష్యము లేని వాతావరణమును అందించవలసిన ఆవశ్యకతనున్నదని తెలిపారు. ఇందుకోసమే మన పూర్వికులు ప్రతి యొక్క నక్షత్ర రాశికి ఒక్కొక్క ప్లాంట్ ను ఆరాదించవలసిందని తెలుపుతూ వృక్షాలను పెంచవలసిన ఆవశ్యకతను తెలిపారు. ఈ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమము స్థాపించి నేటికీ 10 సం. అవుతున్నదని ఈ సందర్భముగా డా. రామ్ తెలిపారు. ఈ కార్యక్రమములో తల్లిదండ్రులు, వాలంటీర్లు, కాలనీ వాసులు, ప్రత్యేక పిల్లలు, కేర్ టెకెర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి విషయంలో గతంలో లేని డిక్లరేషన్ ఇప్పుడే ఎందుకు గుర్తుకొచ్చింది

■ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు , జగన్మోహన్ రెడ్డి తిరుమల వెళ్తుంది శ్రీవారి దర్శనానికే... ■ ధర్నాకి కాదు జగన్మోహన్ రెడ్డి వెంకన్న స్వామి దర్శనం చేసుకుంటే చంద్రబాబు కి వచ్చిన ఇబ్బంది ఏమిటి? ■ వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ సూటి ప్రశ్న




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి )**ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర పూర్తి చేసి తిరుమల ఆలయ దర్శనం చేసుకున్నారు. ఆ సమయంలో ఎటువంటి డిక్లరేషన్ అడగలేదని శుక్రవారం పోతిన స్థానిక మీడియా తో మాట్లాడుతూ గుర్తు చేశారు. ప్రధానమంత్రి మోడీ తో హెూంమంత్రి అమిత్ షా తో జగన్మోహన్ రెడ్డి దర్శనం చేసుకున్నప్పుడు ఎవరు డిక్లరేషన్ గురించి ప్రస్తావించలేదు. ఈ విషయాన్ని పురందరేశ్వరి ఆ సమయంలో ఎందుకు ప్రస్తావించలేదు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తిరుమల ఆలయ ప్రతిష్టతను శ్రీవారి విశిష్టతను చంద్రబాబునాయుడు రాజకీయం చేస్తూ తప్పు మీద తప్పు చేస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మీరు అనేక ఆలయాల్లో దర్శనం చేసుకున్నారు ఆ రోజున మీకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు.జగన్మోహన్ రెడ్డి తిరుమల దర్శనంలో ఏ చిన్న అలజడి అవాంతరం జరిగిన దానికి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానిదే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. తిరుమల దర్శనానికి నిబంధనల ప్రకారం నలుగురు లేదా ఐదుగురు వెళతారు ఎవరైనా వేల మందితో వెళ్తారా? తిరుమల ఆలయ విశిష్టతను రాజకీయాల కోసం వాడుకుంటూ అలజడలు సృష్టించాలని, సెక్షన్ 30 అమలు, నోటీసులు జారీ, ముందస్తు అరెస్టులు వెంకన్న స్వామి దర్శనానికి రావద్దని ఆంక్షలు విధించడం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయనిపోతిన వెంకట మహేష్ ఆవేదన వ్యక్తంచేశారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**– 6 గ్యారంటీల అమలే ప్రభుత్వ లక్ష్యం – మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్..**

**కూకట్ పల్లి,సెప్టెంబర్28 (వార్తాప్రభ):**కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లు శుక్రవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలు పదవులు లభించిన వారికి పట్నం సునీత మహేందర్ రెడ్డి అభినందించారు. అనంతరం పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ కైనా కార్యకర్తలే ప్రధానమని పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. పదవులు వచ్చిన వారు ఎంత ఎదిగిన ఒదిగి ఉండే నేపథ్యాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలని తద్వారా వారి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. పదవులు రాని వారు సైతం నిరాశకు గురి కావద్దని త్వరలోనే అర్హులైన నేతలకు పదవులు ఇప్పించడానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పదవుల పొందిన వారికి అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని ఆ విషయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు క్రింది స్థాయి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే అర్హులైన వారికి సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు.5 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన హామీలు సైతం ప్రభుత్వం పూర్తి చేయగలదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, పదవులు పొందిన వారు తదితరులు పాల్గొన్నారు.



## నష్టపరిహారం అంచనాలో అధికారుల నిర్లక్ష్యం

### ఎమ్మార్వో కార్యాలయం వద్ద బాధితుల ఆందోళన



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం మండలం మరియు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రాంతాలలో ఇటీవల సంభవించిన వరద ముంపు ప్రాంతాల్లో నష్టల పరిహారం అంచనా వేయడంలో అధికారులు నిర్లక్ష్యంతో తీవ్రంగా నష్టపోయామని బాధితులు ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. ఈలప్రోలు జగనన్న కాలనీ వద్ద బుడమేరు ముంపుకి గురైన అధికారులు ఎలాంటి నష్టం జరగనట్లు చూపించడం తో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వం కోల్పోయామని అయినా కూడా ఒక రూపాయి నష్ట పరిహారం ప్రభుత్వం నుండి తమకు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది నష్టపరిహారం నమోదు చేయడంలో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహార నమోదుకు మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు పయ్యావుల రాము ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. బాధితులు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని ఉన్నత అధికారులతో మాట్లాడి న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మార్ బాధితులకు సర్ది చెప్పారు.

## పవిత్ర సంగమంలో స్వచ్ఛతా హి సేవ




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):–** పవిత్ర సంగమం లో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం విజయవాడ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా పవిత్ర సంఘం ప్రాంతాన్ని వివిధ కళాశాల విద్యార్థులు స్వచ్ఛతా నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ రమ్య కీర్తన హాజరై మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఇంటి నుండే ప్రారంభం అవ్వాలని, ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం ప్రారంభిస్తే తమ చుట్టూ ఉన్న పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకుంటామని, ప్రతి ఒక్కరు ఇంటి నుండే పరిశుభ్రతను పాటించటం ప్రారంభించాలని కోరారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ సుంకర రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారత్ పోర్టల్ ద్వారా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందని, విద్యార్థులందరినీ మై భారత్ పోర్టల్ లో భాగస్వామ్యం చేస్తూ రిజిస్టర్ చేశామని తద్వారా విద్యార్థులతో రోజువారి కార్యక్రమాలలో భాగంగా ఈరోజు పవిత్ర సంగమం లో వాటర్ బాడీస్ కు సంబంధించి ఈ కార్యక్రమం తలపెట్టామని, ఈ పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను పూర్తిగా తొలగించామని, ఈ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్లాస్టిక్ నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించాలని తద్వారా స్వచ్ఛత వైపు అడుగేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ భీమాల వినోద్ కుమార్ లక్కిరెడ్డి బాలిరెడ్డి, నిమ్రా ఇంజనీరింగ్ కాలేజ్ ల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడు

**కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొర్రూరు:సెప్టెంబర్ 27(వార్తా ప్రభ)**కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన యావదాస్తిని దానం చేశారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని కొనియాడారు.బహుభాషా కోవిదుడైన బాపూజీ జీవితాంతం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు.రాజకీయవేత్తగా తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకు బాపూజీ నడిపిన రాజీలేని పోరాటాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. బాపూజీ బాటలో కాంగ్రెస్ నాయకులు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కౌన్సిలర్లు భూసాని రాము, నర్కూటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,కందాడి అచ్చిరెడ్డి, ప్రసాద్ రెడ్డి,గంజి దేవేందర్ రెడ్డి,ధరావత్ సోమన్న,బిక్షం గౌడ్,బూర్గుల ప్రశాంతి,లక్ష్మారెడ్డి,వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి, అభిరామ్ నాయక్,శీలం హరిత,సురేందర్, శ్రీనివాస్, రమేష్,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి కుంట్ల ప్రభుత్వ పాఠశాలలో టూరిజం డే పట్ల అవగాహన సదస్సు

**దంతాలపల్లి సెప్టెంబర్ 27 (వార్తా ప్రభ)** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ టీచర్స్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ చింతల సురేష్ అధ్యక్షతన శుక్రవారం టూరిజం డే సందర్భంగా జడ్.పి.హెచ్.స్ కుమ్మరి కుంట్లలో విద్యార్థులకు టూరిజ%శీ% డే అవగాహన సదస్సు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్ పుస్తకాలు %డ% పెన్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ టూరిజం డే ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరిస్తూ %డ% ఎన్.ఎం.ఎం.ఎస్ పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పరీక్షలో రాణించాలని , తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజరత్నం మాట్లాడుతూ ఇలాంటి మోటివేషన్ క్లాసులు విని మీ క్యారెక్టర్ డెవలప్ చేసుకోవాలని అన్నారు. ఫాస్ట్ ప్రెసిడెంట్ ఆర్ యాకయ్య మాట్లాడుతూ చిన్న వయసు నుండే కష్టపడే తత్వం అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పథంలో నడవాలని అన్నారు. లైన్స్ టీచర్స్ క్లబ్ ద్వారా వరద బాధితులకు సహాయం చేశామని విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి అన్నారు. ఉపాధ్యాయులు చెప్పేది విని జీవితములో స్థిరపడండి అన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరత్నం, మా పాఠశాలను ఎంచుకోవడం మాకు ఆనందదాయకంగా ఉంది అని టీచర్స్ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎద్దు వెంకన్న టీచర్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ , లైన్స్ క్లబ్ డైరెక్టర్ గుర్రం వెంకన్న , లైన్స్ క్లబ్ తొర్రూర్ జనరల్ సెక్రెటరీ తమ్మి రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## వరద బాధితులకు నందమూరు వాసవి కళాశాల లక్ష రూపాయలు విరాళం



**పెదన,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఇటీవల సంభవించిన వరదలకు భారీగా నష్టపోయిన బాధితులకు నందమూరి శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు చెక్కును స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు శుక్రవారం నాడు ఆయన నివాసంలో కలసి అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కళాశాల కరస్పాండెంట్ కాకి కుమార్ బాబు డైరెక్టర్ డి బాబా ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఆర్.ఎస్ రెడ్డి డిప్లమా ప్రిన్సిపాల్ ఎస్ వి కే ప్రసాద్ వయసు ప్రిన్సిపాల్ డాక్టర్ డి రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు

## చేనేతలను ఆదరించాలి - ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** చేనేత వస్త్రాలను, హస్తకళలను ఆదరించి వారికి తోడ్పాటు అందించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. శుక్రవారం కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న శ్రీ పైండా చలమయ్య శ్రీనివాస కళ్యాణం మండపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ హ్యాండ్లూమ్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న దుకాణ సముదాయాలన్నీ పరిశీలించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ చేనేతలను కొనుగోలు చేసి తద్వారా సంప్రదాయం, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలంతా ఈ ప్రదర్శనను తిలకించి కొనుగోలు చేసి వాటిని ప్రోత్సహించాలని కొండబాబు సూచించారు. ఈ ప్రదర్శన అక్టోబర్ 13వ తేదీ వరకు ఉంటుందని దీన్ని సద్వినియోగ పరుచుకోవాలని మేనేజర్ ఎ సింహాద్రి, యాజమాన్యం యాజమాని బి సురేష్ చెప్పారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు,దుస్తులు పంపిణీ...



**నందిగామ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** దూలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ క్రీస్తు సంఘం నందిగామ మరియు గోల్డెన్ బర్డ్స్, వివేకా నంద యు పి స్కూల్ విద్యార్థులు వరదబాధితుల సహాయార్థం శుక్రవారం ఆహారం, బట్టలు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఇటీవల ట్రస్ట్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధినేత డాక్టర్ పగిడిపల్లి మణి ఆనంద్ మాట్లాడుతూ చిన్నపిల్లలు దేవునితో సమానం అని అందువలనే గోల్డెన్ బర్డ్స్ దూలాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వివేకానంద స్కూల్ విద్యార్థులు అందరి చేత ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక జిల్లాలలో వరద బాధితులు సహాయార్థం అనేక సేవా కార్యక్రమాలు చేశామని అందులో భాగంగానే నేడు ఈ కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పగిడిపల్లి మనీ ఆనంద్, డైరెక్టర్ పగిడిపల్లి దేవ సహాయం మరియు సభ్యులు పగిడిపల్లి నాని,రత్న,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు అమ్మ నిలయం పాఠశాలకు లయన్స్ క్లబ్ చేయూత




**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం, వేలేరు గ్రామంలోని నేతాజీ శుభచంద్రబోస్ అవాసియా విద్యాలయ (అమ్మ -నిలయం ) పాఠశాలకు హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్స్, గ్లాస్ లు వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ మేడికొండ బుచ్చి బాపయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కళ్లేపల్లి నారాయణరావు మాట్లాడుతు ఈ కార్యక్రమ నిర్వహణ లో మాతో పాటు సహాకరించిన యువ వ్యాయమ ఉపాధ్యాయుడు,యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజషన్ ప్రెసిడెంట్ బొల్లెద్దు భాగ్యరాజు కు అభినందనలు,ఈ కార్యక్రమం లో 110 మంది విద్యార్థులకు 13000 రూపాయల విలువ చేసే స్టీల్ ప్లేట్స్, గ్లాస్ లు అందచేయడం జరిగిందని, భవిష్యత్ లో హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడడానికి ముందడుగు వేస్తుందని యువత మరిన్ని సేవకార్యక్రమాల్లో పాల్గొనాలని లయన్ మేడికొండ బుచ్చి బాపయ్య హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కళ్లేపల్లి నారాయణరావు ను, లయన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుంకర సునీత,లయన్ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కినేని ఫణింద్ర కుమార్, లయన్ నండూరి శర్మ,అక్కినేని రాఘవేంద్రావు, మాకినేని శ్రీనివాసరావు, పాఠశాల పిఈటి బలరాం,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు ఉపకరణాలు అందుచేత



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కేంద్రం హనుమాన్ జంక్షన్ లో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 5 అంగనవాడి కేంద్రాలకు ఉపకరణాలు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను కాపాడడానికి అంగన్వాడీలు మొదట మెట్టు అని వీటిని అభివృద్ధి చేయవలసిన అవసరం ప్రజా ప్రతినిధులకు గ్రామస్తులకు అంగన్వాడి ఉద్యోగస్తులకు అందరికీ ఉందని ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా అంగనవాడి పిల్లలకు నోట్ పుస్తకాలు వాటర్ క్యా న్లు, బ్లాక్ బోర్డు, పల్లలు గ్లాసులు గిన్నెలు చాపలు ఈ విధంగా అనేక ఉపకారణాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ DV. రమణ, దాసరి బెనర్జీ, యోగా ప్రిన్సిపాల్ రామకృష్ణ, యార్లగడ్డ సత్యనారాయణ , వడ్లమూడి ఆంజనేయులు, దయల ప్రభాకర్, సత్యనారాయణ ,తాడిశెట్టి శ్రీను, ముత్యాల సవర్ణరాజు, సురేష్, Sk.భాష తదితరులు పాల్గొన్నారు.

## కోనకళ్ళ కు కృత్తివెన్ను కూటమి నాయుకులు అభినందనలు



**కృత్తివెన్ను,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ గా ఎన్నికైన మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ను కృత్తివెన్ను మండల మహా కూటమి నాయకులు కొనకళ్ళ నారాయణరావు నివాసం వద్ద కు వచ్చి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు కూటమి అభ్యర్థులతో కాసేపు ముచ్చటించి కృత్తివెన్ను మండల పరిసర ప్రాంతాల గురించి అక్కడ జరుగుతున్న పరిపాలన గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా మీకు ఏ అవసరమైన ఏ సమయంలోనైనా నా వద్దకు వచ్చి సమస్య తెలిపితే ఆ సమస్యకు పరిష్కారం చేసే విధంగా అందుబాటులో ఉంటానని అన్నారు. అలాగే పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు అందరూ చేదోడు వాదోడుగా ఉండి ఆయనను ముందుకు నడిపించేందుకు మీ వంతు కృషి చేయాలని ఆయన కూటమి నాయకులను కోరారు.

## వెంకటాపురం లో ప్రత్తిపాటి కార్తీక్ కుటుంబానికి ఆర్థిక సాయం

● ఆర్థిక సాయం అందజేసిన తెదేపా నాయకులు





**జి కొండూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** మండలంలోని వెంకటాపురం గ్రామంలో బాధిత కుటుంబానికి ఎన్డీఏ మహాకూటమి నాయకులు ఆర్థిక సా యం అందజేశారు గ్రామానికి చెందిన ప్రత్తిపాటి కార్తీక్ చిత్తూరు జిల్లా నాయు డుపేట వద్ద లారీ ప్రమాదంలో మర ణించారు.మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు కూటమి నాయకులు మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శు లు, పజ్జూరు రవికుమార్ (వెంకయ్య) లంక రామకృష్ణ వరప్రసాద్ శుక్రవారం వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు కేసర వెంకటేశ్వర రెడ్డి, ఇతర నాయకు లతో కలిసి ప్రత్తిపాటి కార్తీక్ మృతదేహా న్ని సందర్శించి తమ ప్రగాఢ సంతాపా న్ని తెలియజేశారు. అనంతరం కార్తీక్ కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి ఆ కుటుంబానికి రూ.13,000 లు ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఆర్థిక సాయం అందజేసిన వారిలో కుప్పిరెడ్డి పుల్లారెడ్డి, ఉమ్మడి వెంకటస్వామి,ఉమ్మడి రమేష్ , ప్రత్తిపాటి ప్రసాద్,యరమల మధు రెడ్డి , సంకు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం ఇచ్చిన బైజూస్ టాబ్ లలో ఈ- కంటెంట్ వచ్చేలా చర్యలు తీసుకోండి.

● 9,10 తరగతుల విద్యార్థులకు ఈ కంటెంట్ ఉపయోగకరంగా ఉంటుంది.

● ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** మన రాష్ట్రంలో - ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న - తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు ఇచ్చిన బైజూస్ టాబ్ లు పూర్తిస్థాయిలో పనిచేసేలా - బైజూస్ ఈ కంటెంట్ విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం విద్యార్థులకు బైజూస్ ద్వారా ఈ కంటెంట్ ను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన విషయం తమరికి విధితమే అనీ,బై జూస్ ఈ- కంటెంట్ విద్యార్థులకు చాలా ఉపయోగంగా ఉందన్నారు. ఇప్పుడు 9వ తరగతి మరియు పదవ తరగతి విద్యార్థులకు ఇచ్చిన బైజూస్ టాబ్ లలో బైజూస్ ఈ-కంటెంట్ రాకపోవడం వలన విద్యార్థులకు ఆ టాబ్ లు నిరుపయోగంగా మారాయి. వాటిని ఆన్లైన్ గేమ్స్ మరియు చెడు అవసరాల కోసం ఉపయోగించుకునే ప్రమాదం ఉంది. బైజుస్ ఈ- కంటెంట్ వలన విద్యార్థులకు ఇంటి వద్ద ఉపాధ్యాయులు చెప్పిన పాఠాన్ని రివిజన్ చేసుకోవటానికి మరియు ఆ పాఠాన్ని తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాలలో చూసుకునే వెసులుబాటు ఉండటం వలన భాష లోపాలను సరిచేసుకునే అవకాశం ఉంటుంది. విద్యార్థులు బైజూస్ కంటెంట్ ద్వారా సొంతంగా నోట్స్ తయారు చేసుకోవటానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా బైజూస్ ఈ కంటెంట్ లో ఆన్లైన్ టెస్ట్ లు సదుపాయం ఉండటం ఎక్సర్ సైజ్ క్వశ్చన్ లు ఉండటం వలన విద్యార్థులకు మరింత ప్రాక్టీస్కు అవకాశం ఏర్పడుతుంది అన్నారు. 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు బైజూస్ పూర్తిస్థాయిలో రావడం లేదు దీనికి సంబంధించిన సాంకేతిక సమస్యలు సత్వరం తొలగించి బైజూస్ ఈ కంటెంట్ విద్యార్థులకు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయులకు దసరా సెలవులల్లో ఉచిత శిక్షణా తరగతులు



**గిద్దలూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** స్టూడెంట్స్, టీచర్స్, ఎడ్యుకేటర్స్, పేరెంట్స్ (స్టెప్) ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుంచి 6 తేదీలల్లో 3 రోజులపాటు ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని స్టెప్ సమన్వయకర్త మరియు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మెంర్రి.పిచ్చయ్య తెలిపారు. ఉపాధ్యాయులు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులుగా కావడానికి ఈ శిక్షణా తరగతులు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులల్లో ఉన్న మానసిక ప్రవర్తన లోపాలను సరిచేసి వారిలో ఆత్మ విశ్వాసం నింపి తద్వారా వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులు కావాలన్నారు. గుంటూరు జిల్లాలోని తుళ్లూరు మండలం, నెక్కల్లు గ్రామంలో ఉన్న శ్రీ రమణారావు- సావిత్రమ్మ ధ్యాన ఆశ్రమంలో ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా ఈ శిక్షణా తరగతులకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొనే ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ, ఉచిత వసతి, ఉచిత భోజనం, ఉచిత మెటీరియల్ తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. కావున ఈ శిక్షణా తరగతులకు హాజరు కావాలనుకున్న ఉపాధ్యాయులు ఈ 9912914628 నెంబర్కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా డాక్టర్ మెంర్రి. పిచ్చయ్య తెలిపారు. మరిన్ని వివరాలకు స్టెప్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు సెల్ నెంబర్: 9030644440 మరియు ధర్మారెడ్డి సెల్ నెంబర్: 8143234555 లను సంప్రదించాలని సూచించారు.

## గోదావరి జలాలతో చంద్రన్న కాలు కడిగి తలపై చల్లుకొని తరిస్తానన్న ఎన్ టి వెంకటేశ్వరరావు



**విస్సన్నపేట,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పిట్లవారిగూడెం ఎత్తిపోతల పథకం నకు సంబంధించి తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ప్రత్యక్ష పర్యవేక్షణతో 50 వేల ఎకరాల రైతుల ఆశలు చిగురించాయి అని సర్వత్ర అనుకుంటున్నారు. 2018 వ సంవత్సరంలో తాతకుంట్ల గ్రామంలో జరిగిన గ్రామదర్శిని కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షులు ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో 699 కోట్ల నిధుల మంజూరుతో హామీ ఇవ్వడం జరిగింది. నాడు స్థానిక రైతు బిడ్డ ఎన్ టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విసన్నపేట రెడ్డిగూడెం నూజివీడు మండలాలలో రైతన్నల కలలు నెరవేరిన రోజున గోదావరి నీళ్లు నరసాపురం చెరువులలో నడిచిన నాడు ఆ పవిత్ర జలంతో మీ కాళ్లు కడిగి తన తలపై చల్లుకొని తరిస్తానని ఆయన చంద్రబాబు చెప్పడం జరిగింది. అదే విషయాన్ని గురువారం సెక్రటేరియట్ లో కలిసినప్పుడు మరొకసారి ఎన్ టి వెంకటేశ్వరరావు గుర్తు చేయగా పిట్టల వారి గూడెం ఎత్తిపోతల పథకం రైతన్నల కలల సహకారం చేస్తానని తనకు గుర్తున్నదని చెప్పటం చంద్రబాబు జ్ఞాపకశక్తికి ఉదాహరణగా చెప్పవచ్చు.తాతకుంట్ల గ్రామానికి చెందిన రైతు ధమాలపాటి సాంబశివరావు కోరిక మేరకు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు పిట్టల వారి గూడెం ఎత్తిపోతల పథక ప్రాంతాన్ని పర్యవేక్షించి రైతన్నల జీవితాలలో వెలుగులు నింపుతానని అప్పటివరకు నిద్రపోయేది లేదని గతంలో మీడియా సాక్షిగా చెప్పటం సర్వత్రా తెలిసిందే. వేలాది మంది రైతుల ఆలోచనలకు ఆశయాలకు వెన్నుదన్నుగా ఉంటూ వేలాది మంది రైతు కుటుంబాలకు మేలు జరుగుతుందంటే ఎంత దూరమైనా వెళ్లే వ్యక్తిగా అమరావతి ఉద్యమకారుడుగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో తనకంటూ ఒక బ్రాండ్ వేషదరణలో కానీ ప్రజా సేవలో కానీ గుర్తింపు తెచ్చుకున్న ఏకైక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అని రాజకీయ మేధావులు అనుకుంటున్నారు.

## బి.బి. ఏ. కు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వాటర్ కూలర్ బహుకరణ



**విజయవాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** బెజవాడ బార్ అసోసియేషన్ లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ డిజిఎం సర్కిల్ హెడ్ అభిజిత్ సింహ వాటర్ కూలర్ డొనేట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి బి ఏ అధ్యక్షులు కొత్త చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అరిగెల శివ రామ ప్రసాద్ (రాజా) ,బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్రప్రసాద్ మరియు కంచర్ల రవి,పిల్లా రవి, జె. కే చక్రవర్తి, సంపర శ్రీనివాస్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీనరసింహ మరియు తదితర సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథి డిజిఎం సర్కిల్ హెడ్ అభిజిత్ సింహా ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెజవాడ బార్ అసోసియేషన్, ప్రొఫెషనల్ కరెంట్ అకౌంట్ అనేకమంది ద్వారా అకౌంట్ ఓపెన్ చేయించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసి ఈ అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసారు.

## వరద సహాయం చేయమని మొరపెట్టుకుంటున్న వరద బాధితులు



**కంచికచర్ల,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం నీట మునిగిన ఇళ్లకు ఒక్కొక్క ఇంటికి 25,000 చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించినప్పటికీ కంచికచర్ల మండలంలోని కొత్తపేట, గనిఆత్కూరు, చెవిటికల్లు, కునికినపాడు, మున్నలూరు, మొగులూరు, ఎస్ అమరవరం, వేములపల్లి, పెండ్యాల తదితర ఏటి పట్టు గ్రామాలలో ప్రజలు తీవ్రంగా నష్టపోయినప్పటికీ వరద నష్టపరిహారం పంపిణీ జరగలేదని వరద ముంపు గ్రామాలలో సహాయక చర్యలు, నిత్యావసర (కిట్లు) వస్తువులు పంపిణీ మాత్రం చేశారని.తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి కంచికచర్ల మండలంలో గల ఏటి పట్టు గ్రామాలకు వరద పట్టిన ఇళ్లకు 25 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఏటుపట్టు గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**జి.కొండూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** మండలంలోని వెలగలేరు గ్రామానికి చెందిన సానం తిరుపతమ్మ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజురైన ఆర్థిక సాయం చెక్కు ను ఎన్డీఏ కూటమి నాయకులు శుక్రవారం అందజేశారు.ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు చేయించుకున్న సానం తిరుపతమ్మ తన వైద్య ఖర్చుల కు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపడంతో సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరయ్యింది. శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు తెదేపా మండల అధ్యక్ష,కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్ లు వెలగలేరు గ్రామ నాయకులతో కలసి చెక్కు అందజేశారు.సానం తిరుపతమ్మ కి సీఎం సహాయం నిధి నుంచి రూ.87, 758 లు మంజూరు కాగా ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఆమె కు కూటమి నాయకులు అందజే శారు.ఈ కార్యక్రమంలో మంచినేని రాజశేఖర్, కిలారు వెంకటరత్నం, చిరుమామిళ్ల రవి,జమ్ముల శేషగిరిరావు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ జి ఓ ఎస్ అధ్యక్షుడిగా షేక్ బాషు ఎన్నిక




**నందిగామ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ఉద్యోగ సమస్యల పరిష్కారం విషయంలో ప్రతి ఒక్క ఉద్యోగి భాగస్వాములై సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎన్జీవోఎస్ సంఘ అధ్యక్షులు ఏ విద్యాసాగర్ కోరారు. శుక్రవారం స్థానిక ఎన్జీవోఎస్ భవనంలో జరిగిన నందిగామ కోఆప్షన్ సభ్యుల ఎన్నికలలో అధ్యక్ష కార్యదర్శులుగా షేక్ బాషు,ఏ సాయిరాం లను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్, సత్యనారాయణ రెడ్డిలు నూతన కార్యవర్గ సభ్యులకు తమ శుభాకాంక్షలు తెలిపారు.

## రవాణా, సంస్కృతి, పర్యాటకశాఖ పార్లమెంటరీ కమిటీ సభ్యునిగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** రవాణా, సంస్కృతి, పర్యాటక శాఖ పార్లమెంటరీ కమిటీ సభ్యునిగా కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు వెలువరించింది. రాజ్యసభ ఎంపీ సంజయ్ కుమార్ ఝూ చైర్మన్ గా వ్యవరించనున్న ఈ కమిటీ లో మొత్తం 31 మంది ఎంపీలు సభ్యులుగా నియమితులవ్వగా ఇందులో 21 మంది లోక్ సభ, 10 మంది రాజ్య సభ నుంచి ప్రాతినిధ్యం వహించనున్నారు. కాగా ఉభయ తెలుగు రాష్ట్రల నుండి ఈ కమిటీలో చోటు దక్కించుకున్న ఏకైక ఏకైక ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మాక కమిటీ లో సభ్యునిగా ఎంపిక కావడం ఆనందం గా ఉందని, గౌ. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్టంలో పర్యాటక అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యునిగా నియమితులైన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు.

## రాజా రామ్ మోహన్ రాయ్ కు ఘన నివాళి



**కృత్తివెన్ను,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** ప్రముఖ సంఘ సంస్కర్త,బ్రహ్మ సమాజ స్థాపకుడు రాజా రామ్ మోహన్ రాయ్ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ రాజా రామ్ మోహన్ రాయ్ ఇంగ్లీష్ హిందీ సంస్కృతం,బెంగాలీ అరబిక్ పర్షియన్ భాషల్లో నిపుణులు అని దేశంలో బాల్య వివాహాలు సతీ సహ గమనం వంటి దురాచారాలను తీవ్రంగా వ్యతి రేకించి వాటిని రద్దు చేయడం లో విజయవంతం అయ్యారని అన్నారు.1828 లో ఈయన బ్రహ్మ సమాజ్ ను స్థాపించారని వితంతు పునర్వివాహాలు జరిపించడం తో పాటు స్త్రీ విద్య కోసం విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్య క్రమం లో విజయ్ కుమార్ యేసు బాబు, జె రాజ్య లక్ష్మి, మురళీ కృష్ణ,జి రాజ్య లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## దానాలన్నీటిలోకెల్లా అన్నదానం గొప్పది



**గుంటూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక నాయుడుపేటలోని డంపింగ్ యార్డులో దాదాపు 100 మంది పైగా నివసిస్తున్న నిరుపేదలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. డంపింగ్ యార్డులో భోజనం ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు అని ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ అన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపం మన పరిసర ప్రాంతాలలో నివసించే నిరుపేదలకు ఒక పూట అన్నం పెట్టడం చాలా మంచి కార్యక్రమం మనమందరం కూడా నెలలో కొంత డబ్బులు కేటాయించుకుని వాటితో మనకి వీలైనంతవరకే నిరుపేదలకు అన్నదానం చేయడం వల్ల వారి ఆకలి తీర్చిన వారు అవుతాం కాబట్టి ప్రతి ఒక్కరు కూడా అన్నదానం కార్యక్రమంలో భాగస్వామి అవ్వడం చాలా అవసరం ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మురళీకృష్ణ, సురేష్, ఉమేష్ చంద్ర , ఎలమంద మరియు కేబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలరాజు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ మేలు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● గుడివాడలో ఇది మంచి ప్రభుత్వం.. ప్రజా వేదిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము..




**గుడివాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** సూపర్-6 పథకాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణం ఓల్డ్ బైపాస్ రోడ్డులోని అంజుమన్ భవన్.. శ్రీరాంపురంలోని వెలమ సంక్షేమ సంఘ భవన్లో పట్టణ పరిధిలోని.. 10,11,12,17,4,5,7,9, వార్డుల పరిధిలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం'.. ప్రజా వేదిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము.. వందరోజుల ఎన్డీఏ కూటమి పాలనలో చేసిన మంచి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని గెలుచుకుందన్నారు. దీపావళికి దీపం లబ్దిదారులకు ఉచిత గ్యాస్ పథకం కూడా ప్రారంభిస్తారన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ గుడివాడలో అభివృద్ధి ఏదైనా జరిగింది అంటే అది తెదేపా ప్రభుత్వ హయాంలోనే అన్నారు. అంజుమన్ భవన్ కూడా తెదేపా ప్రభుత్వం నిర్మిందేనన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ తెదేపా అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ తెదేపా నాయకుడు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, టిడిపి నాయకులు షేక్ ఇబ్రహీం, జానీ షరీఫ్, సయ్యద్ జబీన్, మన్వర్, మౌలాలీ, రబ్బానీ, రోహిణ్ కుమార్, పూర్ణ, యార్లగడ్డ సుధా రాణి, తులసి రాణి, మాదాల సునీత, గడ్డం దాసు, సయ్యద్ హన్ను, మీరా షరీఫ్, ఉమా, తుమ్మల సుబ్బారావు, పోట్లూరిశ్రీ వెంకటేశ్వర రావు, గుణుకుల వినోద్, ఏడుకొండలు, పులపా మహేష్, కె. మోహన్, రమేష్, పవన్, బలసాని భవాని, కొత్త సీతారాం, కొడాలి అనిల్ కుమార్, జనసేనా నాయకులు సుంకర వెంకట్, పడాల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకంతో నన్ను గెలిపించిన ప్రజల ప్రతి సమస్యను తీర్చే బాధ్యత నాదే..!

● గుడివాడ రూరల్ మండలం లింగవరంలో ఇది మంచి ప్రభుత్వం లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము..

● లింగవరం గ్రామంలో రూ.50 లక్షల్లో నిధులతో సి.సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు..

● ఎమ్మెల్యే రాము మరియు ఎన్డిఏ కూటమినేతలకు గ్రామస్తుల ఆత్మీయ సత్కారం..





**గుడివాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** నమ్మకంతో నన్ను గెలిపించిన.. ప్రజల ప్రతి సమస్యను తీర్చే బాధ్యత నాదనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నేను వచ్చింది ప్రజలకు సేవ చేయడానికే తప్ప.. అధికారం అనుభవించడానికి కాదనీ ఆయన స్పష్టం చేశారు. గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం పాల్గొన్నారు. ముందుగా గ్రామ సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాము.. గ్రామంలోని కోల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము.. వందరోజుల ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిన మంచి పనులను వివరించారు. అనంతరం సభలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ప్రభుత్వం, ప్రజల ఆస్తులు దోచుకునే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేసి.. ప్రజలకు మంచి చేసే పథకాలపై సంతకాలు చేశారని ఎమ్మెల్యే రాము అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు అమలులో ఉంటే లింగవరం గ్రామం లోని భూముల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టిన మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని.. ప్రజలకు తెలియకుండానే వారి ఆస్తులు దోచుకునే వాడన్నారు. గుడివాడ నియోజకవర్గంలో వందరోజుల్లో అనేక విజయాలు సాధించామని.. భవిష్యత్తులో ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే రాము మరియు ఎన్డిఏ కూటమినేతలకు ఆత్మీయ సత్కారం చేశారు.

**లింగవరం గ్రామంలో రూ.50 లక్షల్లో నిధులతో సి.సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు.. :** రూరల్ మండలం లింగవరం గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధులు రూ.35.60 లక్షలతో 8 సి.సి రోడ్లు.. డిఎంఎఫ్ నిధులు రూ.10 లక్షలతో ఒక సీసీ రోడ్డు.. ఎస్డిఆర్ఎఫ్ నిధులు రూ.5.60 లక్షలతో సిసి రోడ్డు.. మొత్తం రూ.51.20 లక్షల నిధులతో నిర్మించనున్న 10 సిసి రోడ్ల నిర్మాణ పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే గుడివాడ మండలంలోని గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి వివిధ శాఖల నుండి.. రూ.17.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. మంజూరైన నిధులతో మూడు నెలల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు. పై కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, తాసిల్దార్ వి.రామకోటేశ్వరరావు, ఎంపిడిఓ ఏవి రమణ, టిడిపి నాయకులు కాటూరి జాన్ శ్యామ్యూల్, చెవూరు జగన్మోహనరావు, చిరంజీవి రెడ్డి, గాదిరెడ్డి చిన్నబాబు, పెనుబోలు శ్రీను, కంచర్ల సుధాకర్, మార్క్ రాజ్ మందపాటి గోపాలస్వామి, బర్మా తారక రామారావు, గంధం రంగబాబు, కాటూరి ఏసు పాదం, కలపాల మాణిక్యాలరావు, చొప్పర లోకేష్ ప్రసాద్, కొప్పుల కోటయ్య, కొత్తకోట నాగరాజు వసంతవాడ దుర్గారావు, కైలా రంజిత్ కుమార్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు.. ఎన్డీఏ కుటుంబ పార్టీల నాయకులు.. గ్రామస్తులు పాల్గొన్నారు.

# దివిసీమ "గాంధీ" మండలి వెంకట కృష్ణారావు కు ఘన నివాళులు

● ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఆలపాటి రాజా, బుద్ధప్రసాద్.



**అవనిగడ్డ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** మండలి వెంకట కృష్ణారావు గొప్ప మానవతావాది అని రాష్ట్ర మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు 27వ వర్ధంతి పురస్కరించుకొని బస్టాండ్ సెంటరులో కృష్ణారావు విగ్రహానికి మాజీ మంత్రి ఆలపాటి రాజా, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గాంధీక్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి, గాంధీ క్షేత్రం లయన్స్ క్లబ్ ఆఫ్ కోడూరు - దివిసీమ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తరతరాలుగా తరగని అభిమాన ధనమే మండలి వారింటి తరగని సంపద అన్నారు. తండ్రికి మించిన తనయుడుగా మండలి వెంకట రామయ్య కుమారుడు మండలి వెంకట కృష్ణారావు చిన్న వయసులోనే రాజకీయాల్లో రాణించారన్నారు. నిర్దిష్ట ఆలోచనలతో ఎదిగి, తండ్రి ఆశయాలను పుణికి పుచ్చుకుని మండలి వెంకట కృష్ణారావు బాల్యం నుంచే గాంధేయవాదంతో రాజకీయాల్లో విస్తృత ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. టీడీపీ నియోజకవర్గ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలి వారి డీ.ఎన్.యే.లోనే సేవాభావం ఉందన్నారు. దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా సాధారణ జీవనం వారి ఉత్తమ విధానాలకు నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దివిసీమ ఉప్పెనతో ధ్వంసమైన గ్రామాల పునర్నిర్మాణానికి మండలి వెంకట కృష్ణారావు కృషి అనితర సాధ్యం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, తెలుగు భాష వికాసానికి, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు మండలి వెంకట కృష్ణారావు చూపిన బాటలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉప్పెనతో కకావికలమైన దివిసీమ పునర్నిర్మాణానికి నాటి ప్రధాని, కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రులతో పాటు, దేశ విదేశాల నుంచి తరలివచ్చిన స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉప్పెన బాధితుల కన్నీరు తుడిచి వారి జీవితాల్లో మళ్లీ వెలుగులు నింపిన మహనీయుడు మండలి వెంకట కృష్ణారావు అన్నారు. గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, గాంధీక్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ కోడూరు - దివిసీమ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు సంయుక్త ఆధ్వర్యంలో హెచ్.సీ.జీ డాక్టర్ గోపీచంద్ క్యాన్సర్ హాస్పిటల్, క్యాపిటల్ హాస్పిటల్ వైద్యులచే 350 మందికి వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా మందులు అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిబిర నిర్వాహకులను, వైద్యులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోపిదేవి లో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో చల్లపల్లి సిఐ సహా పలువురు రక్తదానం చేసి, రక్తదాన ఆవశ్యకతను వివరించారు. ఇదే విధంగా నియోజకవర్గంలో పలుచోట్ల పలు కార్యక్రమాలు నిర్వహించారు.

## వేణుగోపాలస్వామి గుడికి గేట్లు బహుకరణ

**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం పునర్నిర్మాణం తర్వాత ప్రధాన గేట్లను ఒక లక్ష. 40 వేలు ఖర్చు చేసి గ్రామానికి చెందిన కొల్లి రామ్మోహన్ రావు దంపతులు ఏర్పాటు చేశారు.

## శ్రీ బాల కనకదుర్గ అమ్మవారి ఆలయ ఉత్సవ రాట ప్రారంభం..



**గుడివాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీరాంపురం లోని సత్యం రైస్ మిల్లు వద్ద వేంచేసి ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ బాల కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం ఉత్సవ రాటను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన గుడివాడ ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి పట్టణాధ్యక్షులు యర్రపో తు అర్జున్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు లు దేవీ శర్న్నవరాత్రుల ఉత్సవ రాటను ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ నిర్వహాకులు గానుగుల కిషోర్‌బాబు, పద్మజరాణీ దంపతులచే పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు యలమర్తి కోటేశ్వరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు మచ్చ పద్మ, నీలి జయలక్ష్మి, చంద్రావతి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల బదిలీపై శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం, గుడివాడ ఈ.వోగా కె.వి గోపాల్ రావు నియమితులు కావడం జరిగింది. ఈ నేపథ్యంలో పూర్వపు ఈ.వో. యార్లగడ్డ వాసు.. గోపాలరావుకి పూర్తి బాధ్యతలు అప్పగిస్తున్న దృశ్యం. ఈ కార్యక్రమంలో దేవస్థానం పురోహితులు తదితరులు పాల్గొన్నారు.
-గుడివాడ,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :

## దివిసిమ అభివృద్ధి ప్రదాత మండలి కృష్ణారావు



**కోడూరు, సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** దివిసీమ అభివృద్ధి ప్రదాత గా మండలి వెంకట కృష్ణారావు ఖ్యాతి గటించారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా కోడూరు మండల కూటమి నాయకులు బండే శ్రీనివాసరావు,ఉల్లి శేషగిరిరావు,బచ్చు వెంకటేష్, ముద్దినేని చంద్రరావు, వేములపల్లి శ్రీకృష్ణ, గోగినేని సోమశేఖర రావు ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు. ముందుగా కోడూరు ప్రధాన సెంటర్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమినాయకులు,కార్యకర్తలు,పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**కోడూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** గ్రామ అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని అంబటి బ్రాహ్మణయ్య కాలనీ నందు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం 100 రోజులలో చేసిన అభివృద్ధి కరపత్రాలను ప్రజలకు అందించి, ప్రజలకు వివిధ రూపాలుగా అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లు.....? ఈ అగచాట్లు....!

● ప్రభుత్వం మారినా...తప్పని ప్రయాణ కష్టాలు ● కెజివై రహదారి కి మోక్షం లేదా....?

● జి.కొండూరు-గంగినేనిపాలెం మధ్య పూర్తిగా ధ్వంసమైన రహదారి ● పట్టించుకోని ప్రజాప్రతినిధులు, ● ఆర్ అండ్ బి అధికారులు

ఇది గంగినేనిపాలెం నుంచి జి.కొండూరు వెళ్లే రోడ్డు. ప్రపంచంలోనే ఎనిమిదవ వింతలా కనిపిస్తుంది. గత ఐదు ఆరు సంవత్సరాల నుంచి ఈ బాధపడుతున్నాం. ఈరోజుకి కూడా రహదారి దుస్థితి మారలేదు.మన ప్రభుత్వం రాగానే ఏవైనా మార్పులు వచ్చేస్తాయి, ఏవో అద్భుతాలు జరుగు తాయని మేము ఎదురు చూశాం.కానీ వంద రోజులు అవుతున్నా గుంతలలో కనీసం మట్టి పోసిన నాథుడే లేడు.ఇదే రోడ్డులో పిల్లలు ఆటోలు కానీ, బస్సులు కానీ జనాలు వందలమంది ఉపాధి కోసం ఈ రోడ్లో తిరగాలి.జి.కొండూరు మండల హెడ్ క్వార్టర్ కి కనెక్టివిటీ ఉండాలి కదండీ.మాకా పరిస్థితి లేదు. గత ఐదారు సంవత్సరాలుగా అనుభవిస్తున్నాము.మండల నాయకు లకు చెప్పుకున్నా, నియోజకవర్గ నాయకులకు చెప్పుకున్నా అతీగతి లేదు.ఆ.....ఏముందిలే.... పల్లెటూరు జనాలే కదా....ఓట్లు టైంలో ఒక క్వాటర్ ఇచ్చి బిర్యానీ పెడితే వాళ్లే ఓట్లు వేస్తారులే....అన్న చందాగ మారింది మా పరిస్థితి. ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాము.చూడండి... ఎంతటి దౌర్భాగ్యమో......! ఇదే పరిస్థితి ఆరు సంవత్సరాల నుంచి ఫేజ్ చేస్తున్నాము అంటూ లోయ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన మొబైల్ లో రహదారిపై ఏర్పడ్డా గుంతలు వీడియో తీస్తూ మాట్లాడిన మాటలు.వివరాలలో కెలితే.....




**జి.కొండూరు,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** విజయవాడ డివిజన్ పరిధిలోని కెజివై (కందులపాడు -గంగినేనిపాలెం -ఎర్రుపాలెం)ఆర్ అండ్ బి రహదారిపై ప్రయాణం దినదిన గండం గా మారింది.ఎన్నాళ్ళు? మాకు ఈ అగచాట్లు అని లోయ గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.ఈ రహదారిపై రాత్రివేళ ప్రయాణం భయానకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలలో వర్షపు నీరు చేరి ఉండటం తో ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహన చోదకులు వాపోతు న్నారు.ఈ రహదారిలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలు అరిచేతిలో పట్టుకొని వెళ్లాల్సి వస్తుందని అంటున్నారు.అత్యవసర సర్వీసులు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని లోయ గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.మా వెతలు కనిపించడం లేదా? అని సంబంధిత శాఖ అధికారులను ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. ఐదు ఆరు సంవత్సరాల క్రితమే ఈ రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యా యని ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని లోయ గ్రామ ప్రజలు అంటున్నారు.గత వైసీపీ పాలనలో స్థానిక ఎమ్మెల్యే రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్ట్ కు రావాల్సిన బిల్లులు కోసం ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయిందని సభలు సమావే శాల్లో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్ట్ ఈ రహదారి అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిపివేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రహదారి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లోయ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వీరవల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ బాధ్యతలు స్వీకరించిన ఏఈ మురళీకృష్ణ



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ బాధ్యతలు స్వీకరించిన ఏఈగా మురళీకృష్ణ. విద్యుత్తు సబ్ స్టేషన్ లోని ఏఈ కార్యాలయంకి విచ్చేసిన ఏఈకి పుష్పగుచ్చం ఇచ్చి సిబ్బంది స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో తేలప్రోలు ఏఈ దుర్గారావు, వీరవల్లి లైన్ మెన్ రాజు, అసిస్టెంట్ లైన్ మెన్ తోట నాగరాజు, కాంట్రాక్టర్ లంక కిషోర్, మల్లవల్లి లైన్ మెన్ రెడ్డి వెంకటేశ్వరరావు, లైన్ మెన్ సురేంద్ర, ఆపరేటర్ కె.వి.రామిరెడ్డి , పెద్దఅవుటపల్లి లైన్ మెన్ మొక్కపాటి శేఖర్, వీరవల్లి సబ్ స్టేషన్ విద్యుత్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

**ఆగిరిపల్లి,సెప్టెంబరు 27 (వార్తాప్రభ) :** సాధారణ బదిలీల్లో భాగంగా నలుగురు కార్యదర్శులు ఇతర ప్రాంతాలకు బదిలీ అయినట్లు ఇన్చార్జి ఎండిఓ షేక్. అబ్దుల్ సలాం తెలిపారు. వట్టిగుడిపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ మిర్జావలి జుజ్జూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా, నూగొండపల్లి పంచాయతీ కార్యదర్శి సిహెచ్ పుల్లారావు మోపర్రు గ్రామపంచాయతీ కార్యదర్శిగా, అడవినెక్కలం పంచాయతీ కార్యదర్శి మల్లెల శ్రీనివాసరావు బొమ్మినంపాడు గ్రామపంచాయతీ కార్యదర్శిగా, కలటూరు పంచాయతీ కార్యదర్శి నక్కన బోయన కృష్ణవేణి జామిదింత కర్రు గ్రామపంచాయతీ కార్యదర్శిలుగా బదిలీ అయ్యారు.


దావా నమన్లు
మహారాజశ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
విజయవాడ
O.S. No. 74/2023

Between :-
Ushodaya Enterprises (P) Lt.d., Y. Kranthi Kumar, Hyderabad. .... Plaintiff
And
Ramakanth Advertising (P) Ltd., Director Y. Srinivasulu Murthy And 4 Others ... Defendents

Defendants :-
1. Ramakanth Advertising (P) Ltd., Rep. by its Director Y. Srinivasa Murthy, Plot No. 32, Flat No. 401, Shiva Sai Sannidhi, Hindi Nagar, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-500082. ... Defendant 2
2. Ramakanth Thumrugoti, Director, Ramakanth Advertising (P) Ltd., Plot No. 32, Flat No. 401, Shiva Sai Sannidhi, Hindi Nagar, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-500082. ... Defendant 3
3. Priya Darshini Gazdar, Director, Ramakanth Advertising (P) Ltd., Plot No. 32, Flat No. 401, Shiva Sai Sannidhi, Hindi Nagar, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-500082. ... Defendant 5

పై నంబరు దావాలో 2, 3, 5 ప్రతివాదులు అయిన మీరు పై కోర్టు వారి ఎదుట ది.4-10-2024న ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని లేక అద్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీపై దాఖలు కాబడిన పై నంబరు దావాలో ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారికి తెలియపర్చుకోవలెను. లేని యెడల దావా మీ పరోక్షంగా తీర్మానించబడును.
షర : ది. 27-9-2024న శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ప్రచురించడమైనది.
Akkineni Venkatanarayana
B.Sc.,, B.L, D.P.M.,
Advocate
#32-4-15, Costal Apartment, Kasturibaipet, VIJAYAWADA-520010
Ph. 2487585, 9441022244
27-09-2024


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188